# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 6 సంచిక -12 కృష్ణా/విజయవాడ డిసెంబర్ - 2025 పేజీలు - 36 రూ.20.00




## మన హక్కులు - మన భవిష్యత్

# రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం


రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు


రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్


పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి


రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు


రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు


రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్


రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు


ఎస్‌టిఎఫ్ఐ, యుటియఫ్ పతావిష్కరణ



ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లు అత్యధికంగా అమ్మకాలు చేసిన జిల్లాలకు బహుమతి ప్రదానం

**ఐక్యఉపాధ్యాయ**
**విద్యా విషయక మాసపత్రిక**

**సంపాదక వర్గం**

**కె.సురేష్ కుమార్**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
సిహెచ్.శ్రీహరి
సిహెచ్.శ్రీనివాసరావు
జె.రామకృష్ణ

**ఈ సంచికలో...**


| | |
|---|---|
| పద వికాసం | - 04 |
| పాలగుమ్మి పద్మరాజు రచనలు (పుస్తక పరిచయం) | - 05 |
| ఆర్థిక ప్రయోజనాలు ..... | - 07 |
| పిల్లల్ని నిందించలేం.. | - 09 |
| మన గణిత శాస్త్రవేత్తల ముందు... | - 08 |
| ఏ మాటల వెనుక ఏ అర్థం ఉందో.. | - 09 |
| 2020 జనవరి 29న ఢిల్లీలో ధర్నా | - 12 |
| షెడ్యూల్ కులాల మూడు గ్రూపుల... | - 13 |
| జొహ్రాన్ మమ్దాని | - 14 |
| బాలల కోసం ఆలోచిద్దాము | - 15 |
| కథలు చదవని మనుషులు | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| "అల" | - 20 |
| ఉద్యమవార్తలు | - 23 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 27 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా | : ` | 850-00 |
| 2 సం॥ చందా | : ` | 375-00 |
| సం॥ చందా | : ` | 200-00 |

**Union Bank Online**
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

**ఐక్యఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# చెన్నుపాటి స్ఫూర్తి తో లేబర్ కోడ్ లను వ్యతిరేకిద్దాం!

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల ప్రజాస్వామిక హక్కులపై దుర్మార్గపు దాడి చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారుల దోపిడీకి మార్గం మరింత సుగమం చేస్తాయి. బ్రిటిష్ కాలం నుండి పాలకవర్గాలపై సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కార్పొరేట్ లకు అనుకూలంగా సరళీకరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేందుకు కేంద్ర ప్రభుత్వం పథక రచన చేస్తున్నప్పటి నుండీ ఆందోళనలు వెల్లువెత్తాయి. తొలుత 2019లో వేతనాల కోడ్ తీసుకొచ్చినప్పుడు కార్మికుల సమ్మెలు, హర్తాళ్లతో దేశం స్తంభించింది. అయినా వెనక్కి తగ్గకుండా 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్‌లను వరుసగా తీసుకొచ్చింది.

కార్మికుల ఆందోళనలను లెక్క చేయకుండా, కనీసం కార్మిక సంఘాలతోనైనా సంప్రదించకుండా, ఉన్నట్టుండి నాలుగు లేబర్ కోడ్‌ల తక్షణ అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడం కార్మికుల హక్కులను కాలరాయడమే. తాము తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ దేశాభివృద్ధికి తోడ్పడతాయని, ఆర్థిక వృద్ధి సాధిస్తాయని కేంద్ర ప్రభుత్వ పెద్దలు సమర్థించుకోవడం కార్మికులను, ప్రజలను వంచించడమే. కోడ్స్‌లో ఎక్కడా కార్మిక సంక్షేమం కనిపించదు. అంతా కార్మిక అణచివేత, శ్రమ దోపిడీ, హక్కుల ఉల్లంఘన మాత్రమే కనిపిస్తుంది. అవి 'వేతనం' నిర్వచనాన్నే మార్చేశాయి.

కరువు భత్యం, బోనస్, ఇంటి అద్దె అలవెన్స్ వంటి వాటికి తిలోదకాలిచ్చాయి. గ్రాట్యుటీ, రిట్రెంచ్‌మెంట్ పరిహారం అనేవి ఉండవు. ఒక సంవత్సరానికే గ్రాట్యుటీ అని చెప్పినా, నిర్దిష్ట కాలానికి నియమించుకున్న కొత్త ఉద్యోగులకే అది వర్తిస్తుంది. కార్మికులు తమ డిమాండ్ల కోసం సమ్మె చేసే హక్కుకు పరిమితులు విధిస్తున్నాయి. లేబర్ కోడ్స్‌తో పనిగంటలు పెరుగుతాయి.ఇది భవిష్యత్తులో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వర్తింపచేస్తారు. కాంట్రాక్టు, వలస కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్నాయి.

ఈ విధంగా కార్మికుల ప్రాథమిక హక్కులను తిరస్కరించడం రాజ్యాంగ విరుద్ధం. కార్మిక శాఖ అధికారులను కొత్త చట్టాలు ఫెసిలిటేటర్లుగా మార్చడం ఆందోళనకరం. కోడ్స్‌లో వేతనాలను నిర్ణయించలేదు. గిగ్ వర్కర్లను, మహిళలను, అసమానతలను, అసంఘటిత కార్మికులను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. సామాజిక భద్రత కోడ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలు గందరగోళంగా ఉన్నాయి. రాష్ట్రాల పరిధిలోని కార్మిక అంశంలో కేంద్రం పెత్తనం చేయడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఖండిస్తూ దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుంటే, తమ కోడ్స్ విప్లవాత్మక సంస్కరణలుగా ప్రధాని పేర్కొనడం అత్యంత దుర్మార్గం.

ఇవన్నీ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం తెచ్చినవనేది స్పష్టం. మన రాష్ట్ర ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి, 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత లేబర్ కోడ్స్ అనేవి అతి పెద్ద సంస్కరణలనడం కూడా కార్పొరేట్ల ఊడిగానికి సమర్థనే. ఇప్పటికే 10-12 కు పనిగంటల పెంపు, రాత్రి వేళల్లో మహిళలతో పని చేయించుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ చట్టాలను సవరించారు. లేబర్ కోడ్స్ వలన కార్మికులకు భద్రత లేక సమాజంలో అశాంతి నెలకొంటుంది. కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతింటే ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం పెరుగుతాయి. ఈ పరిస్థితుల్లో దేశ ఆర్థిక పురోగతి ఎలా సాధ్యం?

డిసెంబర్ 6న రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కార్మికులకు హానికరంగా మారిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా కదలాలని తీర్మానించుకోవాలి. ఎందుకంటే ఇవి డిసెంబర్ 10 న జరుపుకోబోయే అంతర్జాతీయ మానవ హక్కులకు కూడా భంగం కలిగిస్తాయి. ఆ మేరకు డిసెంబర్ 9 న మన ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు చెన్నుపాటి వర్ధంతి సభల్లో ప్రతిన పూనాలి. కార్మిక సంఘాలు నిర్వహించే ఆందోళనల్లో పాల్గొని మన సత్తా చాటాలి. ఈ ఆందోళనలకు అన్ని వర్గాల ప్రజలూ మద్దతుగా నిలిచి వీరోచిత రైతాంగ పోరాటం స్ఫూర్తి కనబరిచి లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకొనేలా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాలి.

చెన్నుపాటి ఆశయ సాధనకై కృషి చేద్దాం... సంఘ లక్ష్య సాధనకై పునరంకితమవుదాం

PRINTED AND PUBLISHED BY **KANDALA SATYA SUBRAHMANYA PRASAD**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : K SURESH KUMAR**

# పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | ■ | 3 | 4 | | ■ |
| 5 | ■ | | ■ | 6 | ■ | | ■ | 7 |
| 8 | | ■ | 9 | | | ■ | 10 | |
| ■ | ■ | 11 | ■ | | ■ | 12 | ■ | |
| 13 | | | | ■ | 14 | | | |
| ■ | ■ | | ■ | 15 | ■ | | ■ | ■ |
| 16 | | ■ | 17 | | | ■ | 18 | 19 |
| | ■ | 20 | ■ | | ■ | 21 | ■ | |
| ■ | 22 | | | ■ | 23 | | | ■ |

## ఆధారాలు

- యం.జోగిరాజు

**అడ్డం**

1) ఒక సినీ రచయిత..
3) జాంబియా రాజధాని..
8) జంట
9) కాలం, దశ..
10) వాసన
13) కంచెర్ల గోపన్న..
14) తరువాత..
16) ఒకనాటి విజయనగర రాజధాని..
17) రెండు సముద్రాలను కలిపే కాలువ..
18 ) పద్య లక్షణాలలో ఇది ఒకటి..
22) పొలిమేర, చివరి ప్రాంతం..
23) జమైకా అసలు పేరు

**నిలువు**

2) ఒక యుగం పేరు
4) సంవత్సరం
5) బ్రహ్మ
6) అల్లుడే
7) దేశ నాలుగవ రాష్ట్రపతి చిన్నగా
11) చలం రచనల్లో ప్రసిద్ధి
12) భయం
15) సింగిరెడ్డి నారాయణ రెడ్డి గారిని ఇలా అంటాము
19) బేసి కానిది
20) ఒక రాష్ట్రం
21) అంకుల్ ని పిలవండి

- (సమాధానాలు వచ్చే సంచికలో)

## గత నవంబర్ నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 త్రి | 2 భు | జం | ■ | 3 మ | 4 లా | లా | ■ |
| 5 వి | ■ | క్తి | ■ | 6 త | ■ | టు | ■ | 7 యూ |
| 8 మా | టు | ■ | 9 పు | లు | పు | ■ | 10 గం | రో |
| ■ | ■ | 11 న | ■ | పు | ■ | 12 పి | ■ | ■ |
| 13 కే | తి | గా | డు | ■ | 14 ఆ | కా | ర | ము |
| ■ | ■ | రా | ■ | 15 బు | ■ | సో | ■ | ■ |
| 16 ఆ | రు | ■ | 17 హ | ద్దు | లు | ■ | 18 స | 19 గం |
| వి | ■ | 20 ఉ | ■ | డు | ■ | 21 అ | ■ | జి |
| ■ | 22 శా | ర్దూ | లం | ■ | 23 సు | ర | భి | ■ |

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2025 డిసెంబర్ 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం నవంబర్ నెల విజేతలు

1. **ఎన్.వి.ఎస్ఎస్వి భాస్కరరావు,** (మెయిల్) గుంటూరు జిల్లా
2. **కర్రా వరప్రసాద్,** (మెయిల్) గన్నవరం, కృష్ణా జిల్లా
3. **షేక్ షావలి** విడవలూరు మండలం, నెల్లూరు జిల్లా
4. **షేక్ నఫీసా ఫర్వా** కావలి, నెల్లూరు జిల్లా
5. **ఐ.డి.కె.డి. రాజేశ్వర్** రాజామహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా
6. **ఈవీ భరతకుమారి** తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా
7. **వై.కిషోర్** పెనుగంచిప్రోల్, ఎన్.టి.ఆర్.జిల్లా
8. **నందం భారతీ** పెనుగంచిప్రోల్, ఎన్.టి.ఆర్.జిల్లా
9. **ఎస్.కె.బాజీ** తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా
10. **ఎన్.నారాయణ** పి.సి.పల్లి, ప్రకాశం జిల్లా
11. **రావిళ్ల నారాయణ** కంభం, ప్రకాశం జిల్లా
12. **డా॥ మొర్రి పిచ్చయ్య** గిద్దలూరు, ప్రకాశం జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయ బడుతుంది.

## నా గురువుకి మూడు కొమ్ములు

- ఐన కోట.రవికుమార్, నెల్లూరు

నా చీకటి నల్లబల్లపై
వెలుగు రాతల్ని శుద్ధముక్కతో
దిద్దుతాడు!
వంకర టింకర దారులని
తన కలంతో టింకరింగ్ చేసే..
చైతన్య జీవుడు!
తప్పటడుగులనిజి
తప్పుడు అడుగుల్ని..
విజ్ఞత సిరాతో అండర్లైన్ చేస్తాడు!
చిక్కటి చీకట్లో...
చుక్కల చుక్కాని వేసి..
చదువు నిచ్చెన ఎక్కేలా చేసే...
ఓ జీవితకాల మార్గదర్శి!!
నీకు వేల వేల వందనాలు!!




పుస్తక సమీక్ష



ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

పాలగుమ్మి పద్మరాజు గారంటే తెలియని తెలుగు వారుండరు అంటే అతిశయోక్తి కాదు. తెలుగు కథను ప్రపంచానికి పరిచయం చేసిన కవి, కథా రచయిత పాలగుమ్మి పద్మరాజు గారి అద్భుత నవల 'గాలివాన' గురించి పుస్తక సమీక్షలో తెలుసుకుందాం.

పద్మరాజు జూన్ 24, 1915న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలంలోని తిరుపతి పురంలో జన్మించారు. ఈయన 1939 నుండి 1952 వరకు కాకినాడలోని పీ.ఆర్.ప్రభుత్వ కళాశాలలో సైన్సు లెక్చరర్‌గా పనిచేశారు. తన జీవిత కాలంలో ఈయన 60 కథలు, ఎనిమిది నవలలు, 30 కవితలు... ఇంకా ఎన్నెన్నో నాటికలు, నాటకాలు రచించాడు. ఈయన వ్రాసిన 60 కథలు గాలివాన, పడవ ప్రయాణం, ఎదురుచూసిన ముహూర్తం అనే మూడు సంపుటాలుగా వెలువడ్డాయి. పద్మరాజు 23 యేళ్ళ వయసులో తన మొదటి కథ సుబ్బిని వ్రాశారు.

'గాలివాన' కథని పాలగుమ్మి పద్మరాజు ప్రముఖ రష్యన్ రచయిత గోర్కీ రాసిన 'ద ఆటమ్ నైట్' కథ నుంచి స్వీకరించారని విమర్శకులు అభిప్రాయపడ్డారు. అయితే ఆ కథలో లేని దృక్పథాల వైరుధ్యం, మార్పు వంటివి చేరుస్తూ కథను అద్భుతంగా మలిచారని భావించారు. 1949లో పద్మరాజు భీమవరంలో ఉండగా విపరీతమైన గాలివాన వచ్చి ఆయన నివాసం ఉంటున్న ఇల్లు కూలిపోయింది. ఇంట్లో ఉందామా, బయటకు పారిపోదామా అని ఊగిసలాడుతూన్న సమయంలో పద్మరాజు బయటకి రావడం, భార్య ఇంట్లోనే ఉండి పోవడంతో ఇల్లు ఆమెపై కూలిపోయింది. కాపాడేందుకు వచ్చిన ఆయన విద్యార్థుల సహాయంతో ఆమెను బయటకు తీసుకువచ్చారు. చివరకు ఆమె బతికిందో లేదో, బ్రతికేవుంటే బతుకుతుందో బతకదో కూడా తెల్లారేవరకూ తెలియని దుస్థితిలో ఆ రాత్రి గడపాల్సివచ్చింది. ఆమె శరీరమంతా గాయాలతో చాన్నాళ్ళు కోలుకోలేని స్థితిలోకి వెళ్లారు. ఈ దుర్భరమైన అనుభవం నుంచే కథలోని గాలివాన చిత్రణ, గాలివాన రాత్రి ప్రధానపాత్ర పొందిన వేదన, భయం వంటివాటి చిత్రణను స్వయంగా తన జీవితం నుంచే స్వీకరించి ఉండొచ్చని అనిపిస్తుంది.

ఈయన ఎన్నో కథలు వ్రాసినా వాటిలో బాగా పేరుతెచ్చిన కథ గాలివాన. ఈ కథ 1952లో న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ నిర్వహించిన ప్రపంచ కథల పోటీలో రెండవ బహుమతిని గెలుచుకుంది. మొత్తం 23 దేశాల నుండి 59 కథలు ఎంపికయిన ఈ పోటీలో భారత్ నుండి మూడు కథలు ఎంపికయ్యాయి. గాలివాన ప్రపంచములోని అనేక భాషాలలోకి అనువదించబడింది. ఈ విధముగా తెలుగు కథను ప్రపంచ సాహితీ పటములో నిలిపిన ఘనత ఈయనకే దక్కినది. పాలగుమ్మి రచించిన నవలలో బతికిన కాలేజి, నల్లరేగడి, రామరాజ్యానికి రహదారి, రెండో అశోకుడి మూన్నాళ్ళ పాలన ముఖ్యమైనవి.

1954లో ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి, వాహినీ ప్రొడక్షన్స్ పతాకము కింద నిర్మించిన 'బంగారు పాప' సినిమాకు మాటలు రాయమని పద్మరాజును కోరాడు. దీనితో మొదలుపెట్టి, పద్మరాజు సినీ రంగములో మూడు దశాబ్దాల పాటు పలు సినిమాలకు కథలు, పాటలుసమకూర్చారు. ఈయన భక్త శబరి, బంగారు పంజరం వంటి అనేక సినిమాలలో పనిచేశారు. ఈయన సినిమాలు విమర్శకుల ప్రశంసలు పొందినా వ్యాపార పరంగా విజయవంతము కాలేదు.

దర్శకుడిగా 'బికారి రాముడు' అనే చిత్రం తీశారు. కానీ ఈ చిత్రం విజయవంతం కాలేదు. ఈయన నవల నల్లరేగడిని కృష్ణ కథానాయకుడుగా 'మన (మా) ఊరి కథ' పేరుతో సినిమా తీశారు. పడవ ప్రయాణం కథను 'స్త్రీ' పేరుతో చిత్రంగా నిర్మించారు (వారి. మరణానంతరం) రోహిణి కథానాయికగా నటించిన చిత్రం వ్యాపార పరంగా విడుదల కాలేదు. పద్మరాజు 1983 ఫిబ్రవరి 17న మరణించారు.

గాలివాన మొదటి భాగం లో రెండే రెండు ముఖ్య పాత్రలు ఉన్నాయి. రావు గారు, ముష్టి అమ్మాయి. ఈ రెండు పాత్రలతో వారు రాసిన ఈ గాలివాన కథ తప్పకుండా అందరినీ చదివిస్తుంది, కదిలిస్తుంది.

రావు గారు కూలీకి తన సామానులు ఇచ్చి రైలు ఎక్కడంతో మొదలవుతుంది ఈ కథ. స్లీపర్ కోచ్‌ని పరుపుల పెట్టెగా పరిచయం చేస్తారు రచయిత.

రావు గారు ఆస్థిక సభలు పక్క ఊర్లో జరుగుతుండగా ముఖ్య వక్తగా ఆ సభల్లో పాల్గొనే నిమిత్తం రైలుబండి ఎక్కారని మనకు అర్థం అవుతుంది.

రైలు పెట్టెలో ఒక యువజంటతో పాటు దూర ప్రయాణం చేసే మరి కొందరిని పరిచయం చేస్తారు రచయిత తన మాటల్లో. చుట్ట కాల్చే వ్యక్తి, సిగరెట్టు వెలిగించిన యువకులను ఇష్టం లేనట్టుగా రావు గారు చూడటంతో రావు గారు ఇలాంటి వాటికి దూరంగా మెలిగే ఉన్నత భావాలున్న వ్యక్తిగా వారిని గుర్తించగలం.

గ్రాఫిక్స్ మాయాజాలంతో సముద్రాలు, తుఫాన్లు, గాలివానలు చూస్తున్న ఈ రోజులకు చాలా దూరంగా గాలివానను తన అక్షరాల ఒరవడితో సృష్టించి రంజింపచేసిన రచయితను అభినందనలు తెలుపకుండా ఉండలేరు చదువరులు.

గాలివాన మొదలు అవుతున్న తొలి క్షణాలలో అందరూ మెల్లిగా రైలు పెట్టె తలుపులు మూస్తుండగా తలుపును తోసుకుంటూ ఒక ముష్టి అమ్మాయి ఎక్కటంతో కథ మరో మెట్టు ఎక్కుతుంది.

తదుపరి రావు గారు ఇది పరుపుల పెట్టె ఇది. ఎందుకు ఎక్కావు.. అని ముష్టి అమ్మాయిని ఈసడించుకోవటం, కొన్ని ముతక మాటలతో ముష్టి అమ్మాయి తాను ముష్టిదాన్ని అని నవ్వుతూ అందరి దగ్గరికి వచ్చి ఒక్కొక్కరిని ఒక్కోలాగా దయగల మారాజులు, పెభువులు అంటూ డబ్బు అడగటం ఒక్క రావు గారు తప్పిస్తే అందరూ డబ్బు ఇవ్వటం జరుగుతాయి.

గాలి వాన అంతకంతకూ పెరగడం రావుగారు దిగాల్సిన స్టేషన్ రావటం అయిష్టంగా దిగి స్టేషన్ మాస్టర్ గారిని ఊర్లోకి వెళ్లాలని అడిగితే చెట్లు అన్ని పడిపోయి ఉన్నాయి. టెలిఫోన్ వైర్లు తెగిపోయాయి. ఇపుడు సమాచారం ఇవ్వటం కూడా కష్టమే అంటూ వెళ్ళిపోతారు.

వెయిటింగ్ రూమ్‌లోకి వెళ్లి వాన, గాలి తగ్గేలా లేదు ఏంటో ఈ పరిస్థితి అనుకుంటున్న రావుగారు గదిలోకి మరో వ్యక్తి కూడా రావటం గమనిస్తారు.

ఎవరూ అని అడగ్గా ముష్టి అమ్మాయిని టికెట్ కలెక్టర్ బలవంతంగా దించేసాడు బాబుగారూ అంటూ సమాధానం వినపడుతుంది.

నా జీవితంలో ఇట్లాంటి గాలివాన సూడలేదు బాబుగారూ.. ఐయినా ఏముందిలే సారూ తగ్గిపోతుంది అని ముష్టి అమ్మాయి ధైర్యంగా చెప్పటం రావుగారికి కొంత ఊరట నిస్తుంది.

పెట్టెలో ఎక్కినప్పుడు ముష్టి అమ్మాయి.. ఆమె మీద చూపించిన విరోధ భావం ఇప్పుడు పోయి నిమ్మళంగా జాలి కనిపిస్తుంది రావుగారి మాటల్లో.

తనకి అయ్య ఉన్నాడని, తల్లిని ఆ అయ్యే సంపేసాడని అందరూ అంటారని, తండ్రి పచ్చి తాగుబోతని, తనకి ఇంకా మనువు కాలేదని, ఒకరితో సహవాసం చేసి ఇద్దరు పిల్లల్ని కన్నానని, మొగుడు కూడా తాగుబోతని, పిల్లలు ఇద్దరూ ఇంకా చిన్నోళ్ళని ముష్టి ఎత్తుకోవడం రాదని తానే ఇల్లు గడుపుతున్నానని.. ఒకనాడు బాగా వస్తే 5 రూపాయలు వస్తాయని... ఒకనాడు పైసా కూడా కష్టమని చెప్పుకొస్తుంది ముష్టి అమ్మాయి తన భాషలో యాసలో... ముష్టి అమ్మాయి బాగా తడిసి పోయిందని.. తన పంచ ఇచ్చి తినడానికి ఇవే ఉన్నాయంటూ బిస్కెట్లు ఇస్తారు రావుగారు ముష్టి అమ్మాయికి.

వాన ఎక్కువ అవడంతో తలుపులు మయ్యండి బాబుగారూ అనటం, తలుపులు ముయ్యాలనే ఆలోచన కూడా నాకు రాలేందేం టని రావుగారు అనుకుని తలుపులు ముయ్యటం, గాలి ఇంకా ఎక్కువ కావడంతో కుర్చీ, బల్ల తలుపుకు అడ్డు పెట్టడం జరుగుతాయి.

కాసేపయ్యాక పెద్దశబ్దంతో గాలి వచ్చి కుర్చీ, బల్ల తలుపు రెక్కతో పాటు ఎగిరిపోతాయి. భయంతో వణికిపోతున్న రావుగారికి ధైర్యం చెప్పి ఒక మూలన కూర్చోమని చెప్తుంది ముష్టి అమ్మాయి.

ఒక్క కునుకు తీసి లేచేసరికి గాలివాన ఉధృతం తగ్గి రావుగారు బయటకు రావడం, ఒక్క ప్లాట్ ఫారం తప్ప అన్నీ నీట మునిగి పోవటం... ఊరి జనాలు ప్లాట్ ఫారం మీదుగా నడుచుకుంటూ వెళ్ళడం.. చనిపోయిన వారిని తెల్లటి ముసుగులు కప్పి ఒక పక్కన ఉంచడం గమనించిన రావుగారు ఒక్క అడుగు వేయటంతో కాలికి ఏదో తగిలినట్టు అనిపిస్తుంది.

ఎవరో మనిషి అనుకుంటూ మొహం చూసేసరికి ముష్టి అమ్మాయి.. మొహం కనిపించగానే మొదట్లో అసహించుకున్న, చిన్నచూపు చూసిన రావుగారి కంట కన్నీరు రావటం చదువరులను సైతం కన్నీళ్లు పెట్టేలా చేస్తుంది.

ముష్టి అమ్మాయి రెండు చేతుల్లో టేబుల్ సొరుగులో స్టేషన్ మాస్టర్ టిక్కెట్లు అమ్మగా దాచి ఉంచిన డబ్బు, మరొకటి రావుగారి పర్సు గమనిస్తారు.

ముష్టి అమ్మాయి నుదిటి మీద రావుగారు ముద్దు పెట్టుకుని పర్సును తీసుకొని అందులో తన పేరున్న కార్డును మాత్రం తీసుకుని తన జేబులో పెట్టుకుని తన తాలూకు వస్తువు ఆ అమ్మాయి దగ్గర ఉండాలి. అదే సమయంలో తనని ఎవరూ కూడా దొంగ అని అనకూడదు అని మనసులో అనుకోవడంతో రావుగారికి, ముష్టి అమ్మాయికి ఏర్పడిన అనుబంధం మరువలేనిదని అనుకుంటూ రావుగారు నిష్క్రమించడంతో ముగుస్తుంది ఈ అద్భుత రచన.

# ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది



కె.ఎస్.ఎస్.ప్రసాద్
యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలు రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో చెల్లించకపోవడం, వేల కోట్లలో బకాయిలు పేరుకుపోవడం ఇటీవల సర్వసాధారణమైపోయింది. ఉద్యోగుల జీతాల చెల్లించడమే పెద్ద భారంగా ప్రభుత్వాలు భావిస్తున్నాయి.

తమ ఆర్థిక విధానాల వల్లనే 4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో భారత దేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 4వ స్థానానికి ఎగబాకిందని, త్వరలో 3వ స్థానానికి చేరుకోబోతున్నామంటూ కేంద్ర పెద్దలు ఇటీవల పదే పదే ప్రకటిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మొదటి 10 దేశాలలో అమెరికా, చైనా, జర్మనీ, ఇండియా, జపాన్, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బ్రెజిల్ దేశాలు ఉన్నాయి. వీటన్నిటికంటే భారత దేశం తలసరి ఆదాయం చాలా తక్కువ ఉండడం గమనార్హం.

| దేశం | ర్యాంకు | ఎకనామీ (ట్రిలియన్ డాలర్లలో | తలసరి ఆదాయం | దేశం | ర్యాంకు | ఎకనామీ (ట్రిలియన్ డాలర్లలో | తలసరి ఆదాయం |
|---|---|---|---|---|---|---|---|
| అమెరికా | 1 | 30.5 | 89,105 | ఇండియా | 4 | 4.19 | 2,934 |
| చైనా | 2 | 19.23 | 13,657 | జపాన్ | 5 | 4.19 | 33,955 |
| జర్మనీ | 3 | 4.75 | 55,911 | బ్రెజిల్ | 10 | 2.13 | 10,234 |

భారత దేశం ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరుగుతూ ఉండవచ్చు. కాని, ప్రజల ఆదాయాల్లో దానికి తగ్గట్టుగా పెరుగుదల లేదు. అదీగాక, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో కేంద్రం మాత్రమే బలపడి, రాష్ట్రాలు ఎందుకు బలహీనమవుతున్నాయనేది పరిశీలించాల్సిన అంశం.

**రాష్ట్రాలు బలహీన పడడమే కారణం :**

ఈ పరిస్థితికి కారణమేమిటని పరిశీలించినప్పుడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే రాష్ట్రాలు బలహీన పడడానికి ప్రధాన కారణం.

జిఎస్‌టి అమలులోకి రాకముందు పన్నుల విధింపు వసూళ్లపై రాష్ట్రాలకు నియంత్రణ ఉండేది. రాష్ట్రాలు వసూలు చేసిన పన్నుల్లో తమ వాటా మినహాయించుకుని మిగిలిన దానిని కేంద్రానికి చెల్లించే పరిస్థితులు ఉండేవి. ఆదాయం పెరుగుదల కోసం స్థానికంగా కొన్ని అదనపు పన్నులు కూడా వేసేవి. ఎప్పుడైతే జిఎస్‌టి అమలులోకి వచ్చిందో రాష్ట్రాలు పన్నులు చెల్లించే విధానం మారిపోయింది. వసూలైన పన్నులన్నీ కేంద్రానికే చెల్లించాల్సి వస్తోంది.

మరోవైపు కేంద్రం ఒత్తిడితో ఆదాయాన్ని ఇచ్చే రోడ్లు, గనులు, వనరులు అన్ని అంబాని, అదాని వంటి కార్పొరేట్లకు చౌకగా కట్టబెడుతున్నాయి. దీనివల్ల కూడా రాష్ట్రాల ఆదాయం తగ్గిపోతున్నది. దీనితో రాష్ట్రాల ఆర్థిక స్వయంప్రతిపత్తి తగ్గిపోయింది.

కేంద్రానికి వచ్చిన పన్నుల మొత్తం నుండి 41% రాష్ట్రాలకు కేటాయించాలని, రాష్ట్రాల నుండి వసూలైన పన్నుల బట్టి కాకుండా విస్తీర్ణం, జనాభా ప్రాతిపదికన కేటాయింపు జరపాలని నీతి ఆయోగ్ నిర్ణయించింది.

అధిక విస్తీర్ణం, జనాభా పేరుతో మొత్తం పన్నులలో ఉత్తర ప్రదేశ్‌కు 18%, బీహార్‌కు 10.058% కేటాయింపు చొప్పున కేవలం రెండు రాష్ట్రాలకే 30% నిధులు ఇస్తూండగా దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు 4.079%, ఆంధ్రప్రదేశ్‌కు 4.047%, కర్ణాటక 3.647%, తెలంగాణాకు 2.102%, కేరళకు 1.925% చొప్పున మాత్రమే జిఎస్‌టి వాటా కేటాయించడం గమనార్హం.

ఈ విధమైన కేటాయింపు వల్ల చిన్న రాష్ట్రాలు ఆర్థిక స్థిరత్వం కోల్పోయి, ప్రతీదానికి కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితికి నెట్టబడ్డాయి. చివరకు ప్రభుత్వ నిర్వహణకు, రాష్ట్ర అభివృద్ధికి అప్పులు తేవాలన్నా కేంద్రం దయా దాక్షిణ్యాల పైనే ఆధారపడవలసి వస్తోంది.

కేంద్ర ప్రభుత్వం దేశమంతటా సమగ్ర అభివృద్ధి చెందే విధానాలు కాకుండా, తమ అడుగులకు మడుగులొత్తే పాలకులున్న చోట మాత్రమే నిధులు విడుదల చేస్తూ తక్కిన రాష్ట్రాలు ముఖ్యంగా విపక్షాలు పాలించే రాష్ట్రాల నిధుల్లో కోతలు పెడుతున్నది. దీనివల్ల కూడా రాష్ట్రాలు బలహీనంగా మారడమే కాదు, ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

"బలమైన కేంద్రం - బలమైన రాష్ట్రాలు" బదులుగా కేంద్రం అనుసరిస్తున్న "బలమైన కేంద్రం - బలహీన రాష్ట్రాలు" విధానం ఫలితంగానే ఈ పరిస్థితి.

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి :**

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న కాలంలో ఎంతోకొంత ఆర్థిక పరిపుష్టి కలిగిన ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత బలహీనపడింది. ఇందుకు ప్రధాన కారణాలు:

1. **రాష్ట్ర విభజన ప్రభావం :** అభివృద్ధి చెందిన రాజధాని తెలంగాణకు కేటాయించడంతో ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రం విడిపోయి 10 సం॥లు గడిచినా నేటికీ రాజధాని ఏర్పడలేదు. రాష్ట్రంలో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు భారీగా పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నది.
2. **రాజకీయ అస్థిరత :** 2014 నుండి రాష్ట్రంలో 3 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. టిడిపి ప్రభుత్వం చేపట్టిన రాజధాని నిర్మాణం, ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం, వేరే ప్రాజెక్టులు ప్రారంభించడం చేయగా... ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం సైతం అదే విధానం పాటించడం జరుగుతున్నది. ఫలితంగా నేటికీ రాజధాని నిర్మాణం జరుగలేదు. పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టులు పూర్తికాలేదు. రాష్ట్రంలో వున్న ఏకైక ప్రభుత్వరంగ సంస్థ స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ ఆగలేదు. విశాఖపట్నం రైల్వేజోన్ ఇంకా శైశవ దశలోనే ఉంది.
3. **ప్రత్యేక హోదా :** రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న ప్రత్యేక హోదా హామీ నెరవేరకపోవడంతో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశాన్ని కోల్పోయింది. ఫలితంగా ఆర్థిక పరిపుష్టినిచ్చే పెద్ద నగరాలు ఏర్పడలేదు. పరిశ్రమలు పెద్దగా రాలేదు. ఉద్యోగాలు కల్పన లేదు. యువత ఉపాధి కల్పన కోసం ఇతర రాష్ట్రాలకు తరలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.
4. **అప్పులు, ఉచిత పథకాలు :** రాష్ట్ర ఆదాయానికి, ఖర్చులకు పొంతన ఎక్కడా లేదు. ఎన్నికల్లో లబ్ధికోసం, సంక్షేమం, అభివృద్ధి పేరుతో అమలు చేస్తున్న పథకాల నిర్వహణకు పెద్ద ఎత్తున అప్పులు చేయడం ద్వారా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడమే కాకుండా వడ్డీల పేరుతో ఏటా వేలాది కోట్ల రూపాయలు చెల్లించవలసిన పరిస్థితి.

వీటన్నిటికంటే అభివృద్ధి పేరుతో, ప్రాజెక్టుల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు భూములు ఉచితంగా లేదా నామమాత్రపు ధరకు కేటాయించడమే కాదు, రాష్ట్రానికి చెల్లించాల్సిన పన్నుల్లోనూ పెద్ద ఎత్తున రాయితీలు ఇస్తున్న కారణంగా రాష్ట్ర ఆదాయం తగ్గిపోతున్నది.

**రాష్ట్ర ఆదాయమంతా ఉద్యోగులకేనా?**

ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో ఉద్యోగుల పిఆర్‌సి, డిఏ వంటి ఆర్థిక డిమాండ్లు ముందుకు వచ్చినప్పుడల్లా రాష్ట్ర రెవెన్యూ అంతా ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతున్నదని, ప్రభుత్వ నిర్వహణ కోసం, అభివృద్ధి కార్యక్రమాల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ప్రభుత్వాలు అంటున్నాయి.

మన రాష్ట్రంలో 11వ పిఆర్‌సి సందర్భంగా వైసిపి ప్రభుత్వం తన స్వంత పత్రికలో పెద్ద పెద్ద ప్రకటనలు ముద్రించి ప్రభుత్వ ఆదాయమంతా ఉద్యోగులకే దోచిపెడుతున్నట్లుగా పెద్ద ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం కూడా దీనికి భిన్నం కాదు. ఉద్యోగ సంఘాలతో చర్చల సందర్భంగా పొరుగు రాష్ట్రాలు తమ ఆదాయంలో 58 నుండి 70% మాత్రమే ఉద్యోగుల వేతనాలకు ఖర్చు చేస్తున్నాయని, మన రాష్ట్రం మాత్రం ఆదాయంలో 93% ఉద్యోగుల వేతనాలకే ఖర్చు పెడుతున్నదని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక ప్రతీనెలా 1వ తేదీన జీతాలు, పెన్షన్‌లు చెల్లిస్తున్నామని అదే గొప్ప విషయమని అంటున్నారు.

ప్రభుత్వ నిర్వహణ, ప్రజల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేయాల్సి వస్తోందని ఉద్యోగ సంఘాలను నమ్మించే ప్రయత్నం చేసారు. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందితే తప్ప పిఆర్‌సిలు, డిఏలు వంటి ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చలేమని, ప్రభుత్వంపై భారమైనప్పటికీ ఉద్యోగుల పక్షపాతిగా, దీపావళి కానుకగా ఒక డిఏ ఇస్తున్నామంటూ చేతులు దులుపుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ప్రభుత్వం చెబుతున్న ఈ లెక్కలన్నీ వాస్తవమేనా?

**2025-26 రాష్ట్ర బడ్జెట్ :**

| | 2023-24 రాష్ట్ర బడ్జెట్ | 2024-25 బడ్జెట్ అంచనా | 2024-25 సవరించిన అంచనా | 2025-26 రాష్ట్ర బడ్జెట్ |
|---|---|---|---|---|
| రాష్ట్ర రెవెన్యూ | 85,922.36 | 1,09,789.18 | 94,966.53 | 1,09,006.78 |
| కేంద్ర పన్నుల వాటా | 45,710.74 | 50,474.64 | 52,080.15 | 57,566.31 |
| నాన్ టాక్స్ రెవెన్యూ | 7,432.11 | 10,576.00 | 7,018.05 | 19,119.04 |
| గ్రాంట్-ఇన్-ఎయిడ్ | 34,701.80 | 30,333.79 | 21,966.43 | 32,284.40 |
| మొత్తం | 1,73,767.01 | 2,01,173.61 | 1,76,031.16 | 2,17,976.53 |

**రాష్ట్ర రెవెన్యూ ఖర్చు ...**

| | 2023-24 జరిగిన ఖర్చు | 2024-25 బడ్జెట్ అంచనా | 2024-25 సవరించిన అంచనా | 2025-26 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|---|
| ఉద్యోగుల వేతనాలు | 36,872 Cr | 46,200 Cr | 44,246.4 Cr | 46,200 Cr |
| పెన్షన్‌లు | 21,696 Cr | 21,808 Cr | 20,185 Cr | 21,935 Cr |
| వడ్డీల చెల్లింపు | 29,481 Cr | 28,796 Cr | 30,944 Cr | 34,998 Cr |
| మొత్తం | 87,049 Cr | 96,804 Cr | 95,375.4 Cr | 1,03,133 Cr |

రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలో ఆర్థిక శాఖామంత్రి చూపిన లెక్కలు ఇవి. వీటిని పరిశీలిస్తే రాష్ట్ర రెవెన్యూ కేవలం ఉద్యోగుల వేతనాలు, రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్‌లు మాత్రమే కాదు, సామాజిక పెన్షన్‌లు, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన అప్పులకు చెల్లించే వడ్డీ అన్ని కలిపి ఖర్చు చేస్తున్నారనేది అర్థమవుతుంది.

**భవిష్యత్ ఆందోళనకరం :**

ప్రతీనెలా 1వ తేదీన జీతాలు, పెన్షన్‌లు చెల్లిస్తున్నంత మాత్రాన ఉద్యోగుల సమస్యలు తీరినట్లు కాదు. ఇంకా 01.07.2023 నుండి అమలు కావలసిన 12వ పిఆర్‌సి కమీషన్ ప్రారంభం కాలేదు. కమీషనర్ రాజీనామా చేసి 18 నెలలు గడిచినా కొత్తవారిని నియమించలేదు. కేవలం 4 డిఏలకు ఒక్క డిఏ మాత్రం ఇచ్చారు. సరండర్ లీవులు, పెన్షనరీ బెనిఫిట్స్, 11వ పిఆర్‌సి, డిఏల అరియర్లు బకాయిలుగానే మిగిలిపోయాయి. 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయలేదు.

రిటైర్ అయిన ఉద్యోగులకు సైతం రిటైర్‌మెంట్ ప్రయోజనాలు సకాలంలో ఇవ్వడం లేదు. సంవత్సర కాలంగా రిటైర్‌మెంట్ గ్రాట్యూటీ, 3 సం॥గా ఇఎల్, జిఐఎస్ తదితర సొమ్ములు చెల్లించడం లేదు. ఇప్పటికే అన్ని రకాల బకాయిలు 25,300కోట్ల రూపాయాలకు పైబడి పేరుకుపోయాయి. ఈ చెల్లింపులు ఎప్పుడు చేస్తారో తెలియదు. కనీసం రూట్‌మ్యాప్ ప్రకటించమంటే మాట్లాడడంలేదు.

**భవిష్యత్‌లో పిఆర్‌సి, డిఏలు వంటివి ప్రకటించడం ద్వారా ఏవైనా ఒక ఆర్థిక ప్రయోజనం కలిగితే అది నగదు రూపేణా పొందిన నెలనుండే ఇచ్చినట్లు భావించాలి తప్ప, వెనుకటి తేదీ నుండి అరియర్లు ఇస్తారనే గ్యారంటీ లేదు.**

ఈనాడు ప్రతీ ఉద్యోగి 12వ పిఆర్‌సి కమిటీ వెయ్యాలని, పెండింగ్ డిఏలతోబాటు సరెండర్‌లీవు వంటి బకాయిలు చెల్లించాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వం తాత్సారం చేయడాన్ని సహించ లేకపోతున్నారు. తాజాగా జరిగిన చర్చల్లో ఆర్థిక అంశాలను ప్రభుత్వం దాటవేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడినవెంటనే కమీషన్‌ను వేస్తామని చెప్పడంతో బాటు పిఆర్‌సి ఇచ్చే అంశాన్ని తనకు వదిలేయమని స్వయంగా ముఖ్యమంత్రే ఉద్యోగ సంఘాలతో చెప్పడం అనేక అనుమానాలకు తావు ఇస్తున్నది.

2026 జనవరి నుండి కేంద్ర ఉద్యోగులకు 8వ వేతన సంఘ సిఫారసులు అమలు కావలసి ఉండగా, దాని కమిటీని అక్టోబరు 2025లో నియమించారు. రిపోర్టు రావడానికి కనీసం ఒకటిన్నర సంవత్సరం పడుతుందని అంచనా. అంటే ఒకటిన్నర సం॥ల తర్వాత గాని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పెరిగే అవకాశం లేదు. దీన్ని కూటమి ప్రభుత్వం సాకుగా తీసుకునే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులు పిఆర్‌సి కోసం, బకాయిల కోసం మరో 2 సం॥లు వేచి ఉండాల్సిందే.

తాజాగా మన ఐ.టి., పరిశ్రమల శాఖామంత్రి 2047 నాటికి రాష్ట్ర ఎకానమీ 2.4 ట్రిలియన్ డాలర్లకు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. పెట్టుబడులే లక్ష్యంగా దేశ, విదేశాలు తిరుగుతున్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు, లక్షలకోట్ల ఉద్యోగాలు రాబోతున్నాయని ప్రకటిస్తున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వరంగంలో ఉన్న వ్యవస్థలన్నీ ప్రవేటీకరించే పని కూడా వేగవంతంగా జరుగుతోంది. ప్రభుత్వ రంగంలో ఉన్న స్టీలు ప్లాంటు కాదని, అక్కడే మరో ప్రవేటు స్టీలు ప్లాంటుకు అనుమతి ఇవ్వడంతోబాటు "గనులు కేటాయించడం", ప్రభుత్వపరంగా నిర్మించాల్సిన మెడికల్ కాలేజీలను ప్రవేటుపరం చేయడమే దీనికి పెద్ద ఉదాహరణ.

వచ్చే ఆదాయాన్ని కార్పొరేట్లకు రాయితీలుగా పంచిపెడుతూ రాష్ట్ర ఖజానాలో సొమ్మంతా ఉద్యోగుల జీతాలకే ఖర్చు పెడుతున్నట్లు పాలకులు చేస్తున్న ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ త్రిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ఉద్యోగులకు న్యాయంగా రావలసిన ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో రాబట్టుకోవడానికి అవసరమైన కార్యాచరణకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలి.



# చదువులో వెనకబాటుకు పిల్లల్ని నిందించలేం

- అలాంటి విద్యార్థులకు మరింత సమయం వెచ్చించాలి
- స్మార్ట్ తరగతి గదులు కాదు... నాణ్యమైన టీచర్లు ముఖ్యం
- 'ఈనాడు'తో దిల్లీ వర్సిటీ మాజీ డీన్, విద్యావేత్త ఆచార్య అనితా రాంపాల్

**ఈనాడు, హైదరాబాద్: చదువులో కొంత వెనకబడ గానే ఆ పిల్లలకు ఆసక్తి లేదని... చదువు రాదని...ఒక ముద్ర వేసి... వారిలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లేలా చేస్తు న్నారు... అలాంటి వారికి మరికొంత సమయం కేటాయిస్తే మిగిలిన వారితో సమానంగా రాణిస్తారని చెబుతున్నారు. దిల్లీ విశ్వవిద్యాలయం విద్యా విభాగం మాజీ డీన్, విద్యా వేత్త ఆచార్య అనితా రాంపాల్. గత ఐదు దశాబ్దాలుగా ఆమె పాఠశాల స్థాయి పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. 2005లో ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తక అభివృద్ధి కమిటీ ఛైర్పర్సన్గా ఉన్నారు. ఓ కార్యక్ర మంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన ఆమె 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు..**

**? దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతోంది**

కొంత తగ్గినా... ఇప్పటికీ దేశంలో ప్రభుత్వ రంగంలోని విద్యాసంస్థల్లోనే ఎక్కువ మంది పిల్లలున్నారు. మరో వైపు ప్రభుత్వాల విధానాలు కూడా ప్రైవేటీకరణను ప్రోత్సహించేలా ఉన్నాయన్నది నిజం. ప్రభుత్వాలే అలా ఉంటే తల్లిదండ్రులు హడా ఆ దిశగా ఆలోచిస్తారు. కదా? ఎప్పటి నుంచో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకుండా. సీఎంశ్రీ తదితర పేర్లతో తమ బ్రాండ్లను సృష్టిస్తున్నారు. కేంద్రీయ. జవహర్ నవోదయ విద్యాలయాలు ఉత్తమ విద్యను అందించడమే కాదు... ప్రజాదరణ పొందాయి? వాటిని అభివృద్ధి చేయాలి కదా? పీఎం శ్రీ పేరిట 14 వేల పాఠశాలలు మాత్రమే ఏర్పాటు చేస్తున్నారు. అది చాలా చిన్న సంఖ్య. ఈ సథరం అమలుకు సంతకం చేయాలని రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి చేస్తోంది. ఆ పాఠశాలల ద్వారా చిన్న వయసులోనే పిల్లల్ని ఒకేషనల్ విద్య వైపు నెడుతున్నారు. విద్యా నాణ్యత పెంచడం కంటే తాము ఏం చేశామో చూపించుకునేందుకే ఎక్కువ తాపత్రయపడుతున్నారు.

**? తక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలలను సమీపంలోని బడుల్లో విలీనం చేయాలంటున్నారు..**

దేశవ్యాప్తంగా 2017 నుంచి లక్ష ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు. అంత కుముందు కూడా జరిగింది. ఒడిశా, రాజస్థాన్లో పెద్ద సంఖ్యలో జరుల్ని విలీనం చేశారు. అవి కూడా ఎక్కువ గిరిజన, వెనకబడిన ప్రాంతాల్లోనివే దేశంలో 15 లక్షల పాఠశాలలుంటే వాటిల్లో 11. లక్షలు వాసిరకమని నీతి ఆయోగ్ చెప్పింది. పిల్ల సంఖ్య తక్కువగా ఉన్నవాటిని మూసివేయాలని, మరో ఇంట్లో విలీనం చేయాలంటున్నారు. అదేమంటే విద్యా నాణ్యత పెంచే దిశగా ప్రయత్నిస్తున్నామని చెబుతున్నారు. బదులు చిన్నదా? పెద్దవా? అనేది ప్రశ్న కాదు. పెద్ద పాఠశాలలైతే చదువు బాగా వేస్తుందని చెప్పగలరా? తగినంత మంది టీచర్లు... అందులోనూ నాణ్యమైనవారు ఉన్నారా? అనేదే ముఖ్యం. చిన్న వాటిని విలీనం చేస్తే నిర్వహణ భారం తగ్గవచ్చు. కాక పోతే విద్యార్థుల అవాసాలకు ఎంత దూరంలో పాఠశాలలు ఉంగాలో విద్యా హక్కు చట్టంలో స్పష్టంగా ఉంది. దూరమైతే ఎలా వెళ్తారు?

**? ఉండక పోవడానికి కారణాలేమనుకుంటున్నారు.**

చదువు రాకపోవడానికి, నేర్చుకోకపోవడానికి పిల్లలది కాదు తప్పు ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణం. దేశంలో ఉపాధ్యాయ శిక్షణా సంస్థలైన బీఈడీ, డీఈడీ కళాశాలల్లో 35 శాతం ప్రైవేట్ రంగంలోవివే వాటిల్లో అధిక శాతం కళాశాలలు నాసిరకమని జస్టిస్ వర్మ కమిషన్ పేర్కొంది. అలాంటి కళాశాలలు నాణ్యమైన జీవర్లను ఎలా. తయారు చేస్తాయి? ఒకవేళ కొందరు పిల్లలు చదువులో వెనకబడి ఉండొచ్చు. అలాంటి వారికి ఉపాధ్యాయులు మరింత సమయం కేటా యించాలి. వారికి అర్థమయ్యేలా.. ఆసక్తి కల్పించేలా బోధించాలి. అలా చేయడం వల్ల అభ్యసన సామర్థ్యాలు ఎంతో మెరుగుపడ్డాయని యూరప్ జరిగిన ఓ అధ్యయనం చెబుతోంది.

**? పిల్లల్లో పుస్తక పఠనం పెంచాలంటే ఎటువంటి చర్యలు అవసరం**

కేవలం పాఠ్యపుస్తకాలు చదవడం ద్వారా పుస్తక పఠనం పెరగదు. వాటికి మించి ఎన్నో రరాల పుస్తకాలు ఉన్నాయని, వాటి ద్వారా మరెన్నో విషయాలు వేర్చుకోవచ్చని పిల్లలకు చెప్పాలి. అందుకు తగిన వాతావరణం కల్పించాలి. గ్రంథాలయాలతో పాటు ప్రతి తర గతి గదిలో బుక్స్ కార్నర్ ఏర్పాటు చేయాలి. చదవడంలో నిమగ్నమ య్యేలా ఇద్దరు ముగ్గురితో సమూహాలు ఏర్పాటు చేయాలి.

**? అభ్యసన సామర్థ్యాల పెంపునకు టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చామని ప్రభుత్వాలు చెబుతున్నాయి... వాటితో మార్పు ఉంటుందా**

సాంకేతికత అనేది ఒక సప్లిమెంటరీ మాత్రమే ఉపయోగన చుతుంది. గ్రానైట్ గోడలు, స్మార్ట్ తరగతి గదులు వంటివి ముఖ్యం కాదు. మంచి టీచరే అత్యంత ప్రధానం. తరగతి గదిలో ఉపన్యాసాలిస్తే పిల్లలకు ఆసక్తి ఉండదు. బోర్డుపై ఉన్నది రాసు కొందని చెబితే ఎలా నేర్చుకుంటారు. పిల్లలతోనే రాయించాలి. తరగతి గదిలో వారిని భాగస్వాములను చేయాలి. బోధనా విదా నాలు మారటంతో పాటు అన్ని విధాలా పిల్లలకు అనుకూల వాతా వరణం ఉండాలి. తొలుత డిజిటల్ టెక్నాలజీతో అభ్యసన సామ ర్యాలు పెంచాలని కొన్ని దేశాలు భావించి అమలు చేసినా... ఇప్పుడు వాస్తవం గ్రహిస్తున్నాయి. ఉదాహరణకు స్వీడన్.. టెక్నా లజీ విధానాన్ని విరమించుకొని మళ్లీ పుస్తకాలు, సంప్రదాయ బోధ నల వైపే వెళ్లాలని నిర్ణయించుకుంది

- ఈనాడు సౌజన్యంతో... 2026 నవంబర్ 3

డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా



# మన గణిత శాస్త్రవేత్తల ముందు కంప్యూటర్లు బలాదూర్



ఎం.సాయిలక్ష్మి
యుటియఫ్ మండల అధ్యక్షులు
ముదినేపల్లి, ఏలూరు

మానవ మనుగడ మొత్తం సాంకేతిక పరిజ్ఞానం (Technology) పై ఆధారపడింది. నేడు ప్రపంచం లో ప్రతి ఒక్కరు ఫోన్ వాడటం, ఆన్లైన్ చెల్లింపులు , గేమ్స్ ఆడటం , సోషల్ మీడియాలో సమయం గడపడం, రోబోట్స్‌తో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్) సహాయంతో మానవ పనులు చేయించు కోవడం మరియు అంతరిక్షంలోకి రాకెట్స్ వరకు అన్ని కంప్యూటర్లపై ఆధారపడి పనిచేస్తున్నాము. అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**మానవ మేధస్సుకు ఓ పెద్ద పరీక్షగా తయారైంది సాంకేతిక విజ్ఞానం....**

మానవ మెదడుకు కంప్యూటర్లు సైతం దిగదుడుపే అంటూ నిరూపించి చూపారు మన భారతీయ గణిత శాస్త్రవేత్తలు ఎందరో ..... ఆర్యభట్ట, బ్రహ్మగుప్తుడు, భాస్కర 1, భాస్కర2, జ్యేష్ఠదేవా, పింగళ మరియు శ్రీనివాస రామానుజన్, సత్యేంద్రనాథ్, హరీష్ చంద్ర, శంకుతలా దేవి ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది గొప్ప గొప్ప మేధావులు పుట్టిన మన దేశాన్ని గణిత శాస్త్రానికి వారి యొక్క విశేష కృషి ఫలితం అద్భుతమైన ఫలితాలను సాధించి, అసాధారణ పరిజ్ఞానాన్ని దేశ అభివృద్ధి కోసం వారి జీవితాలను సైతం అంకితం చేసిన ప్రతి ఒక్కరికి ..... జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శుభాభి వందనములు .....

**అపార గణిత జ్ఞాని శ్రీనివాస రామానుజన్ గారి గురించి ఎంత చెప్పినా తక్కువే అయినా కొన్ని మాటలు .....**

గణితం దేవుని ఆలోచనల భాష అని పేర్కొన్న రామానుజన్ గారి జీవితము ఆలోచన విధానము ప్రతి భారతీయునికి ప్రేరణ అని చెప్పక తప్పదు.....

శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ తండ్రి శ్రీనివాస అయ్యంగార్ వస్త్ర దుకాణంలో పనిచేసే వారు. తల్లి కోమలమ్మ గారు దేవాలయంలో భక్తి గీతాలు పాడుతూ ఉండేరు. అలాంటి సాధారణ కుటుంబంలో 22 డిసెంబర్ 1887 లో ఎరోడ్ అనే గ్రామం తమిళనాడు లో జన్మించారు. చిన్నవయస్సు నుండే ఆయన గణితంపై అసాధారణ ప్రతిభను చూపారు. పుస్తకాలు లేకపోయినా తన స్వంతంగా ఎన్నో సూత్రాలు, సమీకరణాలు కనుగొన్నారు.

రామానుజన్ పాఠశాలలో చదువుకున్నప్పుడు ఇతర విషయాల కంటే గణితాన్ని మాత్రమే ఇష్టపడ్డారు. ఆయన గణితంలో చేసిన పరిశోధనలు అంతా దేవుని ప్రసాదమని నమ్మేవారు.

15సంవత్సరముల వయస్సులో జార్జ్ షో బ్రిడ్జ్ కార్ అనే ఆంగ్ల రచయిత వ్రాసిన A Synopsis of Elementary Results in Pure Mathematics అనే పుస్తకం ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చింది. దానిలో ఉన్న సూత్రాల ఆధారంగా ఆయన స్వయంగా కొత్త సమీకరణాలు, సూత్రాలు ఆవిష్కరించారు.

1913లో ఆయన ఇంగ్లాడుకు చెందిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త జి. హెచ్. హార్డీకి తన సూత్రాలను లేఖ ద్వారా పంపించారు. హార్డీ ఆయన విశిష్ట ప్రతిభను గుర్తించి, కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయానికి ఆహ్వానించారు. అక్కడ ఇద్దరూ కలిసి గణిత శాస్త్రంలో అద్భుతమైన పరిశోధనలు చేశారు.

**రామానుజన్ చేసిన ప్రధాన కృషులు**

Number Theory, Infinite series and continued Fractions వంటి విషయాల్లో ఆయన కనిపెట్టిన "రామానుజన్ టాక్సీ నెంబర్ 1729" కథ చాలా ప్రసిద్ధి చెందింది. తన జీవిత కాలంలో కేవలం 32 సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికి ఆయన సాధించిన విజయాలు ప్రపంచ గణిత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా చేశాయి. 1729 అనే సంఖ్య ఆయనకు ప్రత్యేక గుర్తింపు తోపాటు ఆయన మరణానికి చేరువలో కూడా తన సంఖ్యల గారడీ చేసిన మాంత్రికుడు. అందుకే ఆయన జన్మ దినాన్ని జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించింది.....

దివ్యమైన ప్రతిభతో భారత దేశ గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. అతి చిన్నవయసులోనే ఆయన పొందిన బహు దొడ్డ పురస్కారాలు....రామానుజన్ గారు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం ఫెలోగా గుర్తింపు పొందారు. 1918లో ఆయన ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ ఎఫ్.ఆర్.ఎస్. గౌరవం దక్కింది. భారత ప్రభుత్వం ఆయన జన్మ దినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. ఆయన స్మారకార్థం రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమెడికల్ సైన్సెస్ స్థాపించబడింది.

ఇంగ్లాండ్ లో వాతావరణం మరియు ఆరోగ్య సమస్యల వల్ల ఆయన అనారోగ్యంతో 1919 లో భారత దేశానికి తిరిగి వచ్చి, 1920 ఏప్రిల్ 26న కేవలం 32 ఏళ్ల వయస్సులో పరమపదించారు. కానీ ఆయన గణిత కృషి మరణించలేదు. అందరి మనసులలో నిత్య ప్రేరణ నడిచే గణిత మేధస్సుకు ఓ మాదిరిగా చిరస్థాయిగా నిలిచిపోయింది.

# ఏమాటల వెనుక ఏ అర్థం ఉందో..


ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

ఏమాటల వెనుక ఏఅర్థం ఉందో తెలుసుకోలేనంతకాలం ప్రజలు పదేపదే మోసపోతారుఅంటారు... సామాజిక తత్వవేత్త. మాటలకు అర్థం ఉంటుంది గానీ, మాటలు వెనుక అర్థం ఉంటుందా? వినడానికి, చూడడానికి ఏ అర్థం ఉండదని అనిపిస్తుంది. ఖచ్చితంగా మాటలు వెనకాల అర్థాలు వేరేగా ఉంటాయి. ఈరోజు మనం మాట్లాడే ప్రతి మాటకు ఏదొక వర్గ ప్రయోజనం ఉంటుంది. ఉత్పత్తి సాధనాలపై ఒక వ్యక్తికి ఉండే హక్కు వర్గం అవుతుంది. ఉత్పత్తి సాధనాల మీద హక్కు ఉన్నవారంతా పెట్టుబడిదారీ వర్గం. ఉత్పత్తి సాధనాలను ఉపయోగించి శ్రమచేసి కూలి తీసుకునే వారంతా కార్మిక వర్గం. కనుక ప్రతి మాట వెనుక కార్మిక వర్గ ప్రయోజనం లేదా పెట్టుబడి దారి ప్రయోజనం ఉంటుంది.

– పెట్టుబడి పెట్టేవారు లేకుంటే పరిశ్రమలు తద్వారా ఉద్యోగాలు ఎలా వస్తాయి అని ప్రశ్నిస్తారు. ఇది నిజమే కదా అనిపిస్తుంది. వాస్తవానికి పెట్టుబడి అనేది పోగుబడిన మానవుల శ్రమ. శ్రమలేకుండా పెట్టుబడి రాదు. శ్రమే కీలకం. పెట్టుబడిదారులను సమర్థిస్తూ మాట్లాడేవారి మాటలు శ్రమను చౌకగా దోపిడీ చేయడానికి, అలా దోపిడీ చేసినట్లు దోపిడీకి గురయ్యేవారికి తెలియకుండా చేస్తుంది. ఇంతకీ తత్వవేత్త మాటలు ఏ వర్గ ప్రయోజనం ఆశించి మాట్లాడారో అర్థం అయిందా. కొన్ని అంశాలు పరిశీలిద్దాము.

– అన్ని పార్టీలు ఒకటే అని మాట్లాడుతుంటారు. నిజమే అనిపిస్తుంది. నిన్నటి దాకా ఆ పార్టీ పరిపాలించింది. ఈరోజు మరొక పార్టీ పరిపాలిస్తుంది ఏమి మారింది అంటారు. ఆ పార్టీ అయినా, ఈ పార్టీ అయినా ఏ వర్గ ప్రయోజనం కోసం పనిచేస్తుంది. పెట్టుబడిదారీ వర్గా ప్రయోజనమా? కార్మికవర్గ ప్రయోజనమా? పరిశీలించక పోతే మోసపోతాము. మాటలలో కార్మిక పక్షం అని చెప్పి ఆచరణలో పెట్టుబడిదారుల పక్షం వహించే వారిని గమనించాలి. విశాఖ ఉక్కు, మెడికల్ కళాశాలలు ప్రభుత్వరంగంలో ఉండాలనీ కోరుకునే పార్టీలు ఏమిటి? మాటలలో, ఆచరణలో కార్మిక పక్షాన వుండే వారిని గమనించాలి. కనుక అన్నీ పార్టీలు ఒకటికాదు.

– అన్ని సంఘాలు ఒకటే... ఇదే నిజం అయితే రెగ్యులర్‌గా పోరాటాలు చేస్తున్నది ఎవరు? పోరాడి సాధిస్తున్నది ఎవరు? పాలక పక్షం ఎవరైనా కేసులకు బెదరకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన నిలబడుతున్నది ఎవరు. పోరాటాలకు తూట్లు పొడిచి,అధికార పక్షం వహించేదెవరు. గమనిస్తే సంఘాలన్నీ ఒకటికాదు. సమస్యలు పరిష్కారం కాకపోతే సంఘాలపై కసిని పెంచుకోవడం కాదు. సమస్యలు పరిష్కారం చేయని పాలకవర్గంపై కసి పెంచుకొని పోరాటం చేయాలి.

– జి.ఎస్.టి. తగ్గించాము, ప్రజలకు మేలు చేకూర్చాము, పండగ చేసుకోండి అని ప్రభుత్వాలు ప్రకటనతోపాటు సంబరాలు చేస్తున్నాయి. 1000 రూపాయల వస్తువు గతంలో 28% జి.ఎస్.టి.ని 18%కి తగ్గిస్తే రూ. 1,128 నుండి రూ.1,118కి తగ్గుతుంది. ప్రభుత్వంకి తగ్గే ఆదాయం భర్తీ కావాలంటే, ఆ వస్తువు అమ్మకాలు 56% పెరగాలి. ఇది సాధ్యం కాదు. ప్రభుత్వంకి వచ్చే ఆదాయంని నిలబెట్టుకోవాలంటే సంపన్నుల మీద పన్ను వేయాలి. సంపన్నుల వల్లే అభివృద్ధి అని చెప్పే పాలకులు అంత సాహసం చేయరు. దీని కనుక శ్రామికులమీద పన్ను వేస్తారు. దీని పర్యవసానం విద్య, వైద్యం మీద వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా విద్య, వైద్యం కార్పొరేటీకరణ అవుతుంది.

– ప్రతి అక్షరం ప్రజల పక్షం అంటాయి కొన్నిమీడియాలు. ఇంతకీ ప్రజలు అంటే ఎవరు 99% కార్మిక వర్గమా, 1% ఉన్న కార్పొరేట్ వర్గమా. ఇది తెలియకపోతే ప్రతిమీడియా ప్రజల పక్షానే అన్నట్లు ఉంటుంది.

– పి.ఆర్.సి, డి.ఏ. బకాయిలు, ఉపాధ్యాయుల, ఉద్యోగులపై నిర్బంధాలు, బోధనేతర కార్యక్రమాలు ఇవన్నీ చూశాక ఏ పాలకవర్గమైన ఒకటే అని అంటారు. ఏ పాలక పక్షమైనా కార్పొరేట్ ప్రయోజనం కోసమే పని చేస్తాయి అంటారు. పాలక వర్గం మారలేదు. ప్రతినిధులు మాత్రమే మారారు. పాలక వర్గం మారటం అంటే కార్పొరేట్ వర్గం మారిపోయి కార్మిక వర్గం అధికారంలోకి రావడం అని మరికొందరు అంటారు.

– గూగుల్, ఏ.ఐ. హబ్, లక్షలాది ఉద్యోగాలు వచ్చేస్తాయని చెప్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు అమెరికాలోనే 50% ఉన్నాయి. ఈ డేటా సెంటర్స్ ఉన్న ప్రాంతంలో నీటి కొరత, పర్యావరణ సమస్యలు, విద్యుత్ శక్తి కొరత ఏర్పడి ప్రజలందరూ ఆందోళన చేయటం ద్వారా కొన్ని డేటా సెంటర్లను తొలగించారనేది తెలుస్తుంది. అక్కడ ప్రత్యేకించి కొత్త ఉద్యోగాలు వచ్చిన సందర్భాలు కూడా లేదు. మరి ఇక్కడ వస్తాయా?

**ఒక మాట...**

ఈ వ్యాసం రాసిన నాకు ఒక వర్గ ప్రయోజనం ఉంటుంది. చదివేవారికి ఒక వర్గ ప్రయోజనం ఉంటుంది. సాధారణంగా తన వర్గ ప్రయోజనాన్ని దాచి, వేరే వర్గ ప్రయోజనం కోసం పనిచేస్తున్న ట్లుగా కొందరు మాట్లాడతారు.

కానీ కీలక సమయంలో, నిప్పులో కాల్చినప్పుడు, ఎదురు ఈదవలసి వచ్చినప్పుడు, అధికారులను ఎదిరించి అవసరమైతే కేసులు పెట్టించుకోవడానికి సిద్ధపడి పోరాటం చేస్తున్నప్పుడు కార్మిక ప్రయోజనాల కోసం ప్రాణత్యాగానికైనా వెనకాడకుండా నిలబడాల్సి వచ్చినప్పుడు... కష్ట కాలంలో, నిర్బంధ కాలంలో నికరంగా ఏ వర్గ ప్రయోజనం కోసం నిలబడ్డారు అనేది కీలకం.

ప్రస్తుత సమాజం యధాతథంగా ఉండాలి అని కోరుకునే వారు కార్మికవర్గ ప్రయోజనం కోసం పనిచేస్తున్నామని మాటలు చెబుతారు... కాని ఆచరణలో పెట్టుబడిదారి వర్గ ప్రయోజనం వైపు నిలబడతారు. ఈ సమాజం మారాలి! అందరికీ సమానత్వం రావాలి అని కోరుకునే వారు కార్మిక వర్గ ప్రయోజనం మాటలు చెబుతూ అదే వర్గ ప్రయోజనం కోసం ఆచరణలో నిలబడతారు. ఇంతకీ మనం మాట్లాడే మాటల వెనుక ఏ వర్గ ప్రయోజనం ఉందో...! ఏ వర్గ ప్రయోజనంవైపు నిలబడాలో అర్థం అవుతుందా...

# 2026 జనవరి 29న ఢిల్లీలో ధర్నా




జాతీయవిద్యావిధానం రద్దు, పాతపెన్షన్ పునరుద్ధరణ, టెట్ నుండి 2010కి ముందు నియామకం అయిన ఉపాధ్యాయులను మినహాయింపు చేయాలని కోరుతూ ఎస్.టి.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో 2026 జనవరి 29న ఢిల్లీలో మహాధర్నా చేయాలని ఎస్.టి.ఎఫ్.ఐ. జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయించింది.

నవంబర్ 15,16 తేదీలలో ఢిల్లీ ఫరీదాబాద్‌లో ఎస్.టి.ఎఫ్.ఐ. కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్, సెంట్రల్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానకార్యదర్శి, నాయకులు మాట్లాడుతూ విద్యని కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ, అసత్రి అంశాలు అశాస్త్రీయ అంశాలు ఉన్న జాతీయ విద్యావిధానం 2020ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ బాధ్యత ప్రభుత్వమే చూడాలని, కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలను తక్షణ మానుకోవాలని డిమాండ్ చేశారు.

2004 నుండి అమలులో ఉన్న నూతన పెన్షన్ విధానం కార్పొరేట్‌లు లాభం తప్ప ఉద్యోగ,ఉపాద్యాయులకు ఎలాంటి ప్రయోజనం లేదని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల కాంట్రి బ్యూషన్ ఉన్న యుపిఎస్, జి.పి.ఎస్., సి.పి.ఎస్. లాంటి స్కీమ్స్ ఎస్.టి.ఎఫ్.ఐ. అంగీకారం కాదని తెలిపారు. తక్షణం పాతపెన్షన్‌ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్.సి.టి.ఇ. నోటిఫికేషన్ ముందు వారు టెట్ క్వాలిఫై కావాలనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. దీనిపై కోర్టులో ఎస్‌టిఎఫ్ఐ రివ్యూ పిటిషన్ దాఖలు చేసిందని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలో సవరణ చేయాలని, టెట్ నుండి ఉపా ధ్యాయులను మినహాయింపు చేయాలని కోరారు. ప్రభుత్వం పై వత్తిడి పెంచేందుకు 2025 నవంబర్ 25 న ప్రధానమంత్రి గారి కార్యాలయంకు అన్ని జిల్లా యూనిట్స్ మెమోరాండంలు మెయిల్ చేయాలని, జిల్లా స్థాయిలో డిసెంబర్ 8,9 తేదీలలో ధర్నాలు చేయాలని, జనవరి 5వ తేదీన రాష్ట్ర స్థాయిలో ధర్నా చేయాలని నిర్ణయించారు. డిసెంబర్ 10వ తేదీన 'మానవ హక్కులన్నీ మహిళలకు' అనే శ్లోగన్‌తో 'ఇంటర్నేషనల్ హ్యూమన్ డే'ని నిర్వహించాలని తీర్మానించారు.

సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3ను జాతీయ ఉమెన్స్ డే దినోత్సవంగా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఎస్.టి.ఎఫ్.ఐ. నిర్ణయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ నవంబర్ 20 నుంచి 27 వరకు అందరూ పార్లమెంట్ సభ్యులకు టెట్ నుంచి మినహాయించాలని కోరుతూ ప్రాతినిధ్యం చేయాలని, డిసెంబర్ 9, 10 తేదీల్లో పాత తాలూకా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు ర్యాలీలు చేయాలని, డిసెంబర్ 18 జిల్లాస్థాయిలో ధర్నాలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్.టి.ఎఫ్.ఐ. జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు సి.ఎన్.భారతి, చావా.రవి తోపాటు వివిధ రాష్ట్రాల భాద్యులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ యుటియఫ్ నుండి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి పాల్గొన్నారు.

# వరద బాధితులకు యుటిఎఫ్ సహాయం



ఇటీవల కేవీబీ పురం మండలం రాయలచెరువు తెగిపోయిన ఘటనలో ముంపునకు గురై పూర్తిగా మునిగిపోయిన కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, కాట్రపల్లి గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హేమంబరదర రావు ఆధ్వర్యంలో కె.వి.బి. పురం మండలం మరియు శ్రీకాళహస్తి డివిజన్ యూటీయఫ్ కార్యకర్తల విరాళాలతో విద్యార్థులకు బట్టలు, పాఠశాలకు బీరువాలు, రిజిస్టర్లు మరియు పాఠశాలకు తక్షణం అవసరమైన వస్తువులను పంపిణీ చేసిన సందర్భంగా యుటియఫ్ కార్యకర్తల సామాజిక స్పృహను, సేవాతాత్పరతను గుర్తు చేస్తూ మాట్లాడిన యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ సీనియర్ నాయకులు కేఎస్‌బి సూర్య ప్రకాష్, జి శ్రీనివాసులు, దాసరి మునెయ్య, దక్షిణామూర్తి, ఓ మునెయ్య, కె.జి.బి.పురం, రాగిగుంట ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్ శ్రీకాళహస్తి ప్రాంతీయ నాయకులు, కేవీబీ పురం నాయకులు, కార్యకర్తలు, నారాయన వనం యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాలకు చెందిన మూడు గ్రూపుల కోసం పదోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేసే విధానంలో సవరణలు – నోటిఫికేషన్

**పూర్తి వివరణ**

జి.ఓ.ఎంఎస్ నం.127, తేదీ.27-11-2025 వివరణ. ఈ జిఓ ఎందుకు జారీ చేశారు? ఏపి ప్రభుత్వం ఎస్సి ఉప వర్గీకరణ (Group-I, Group-II, Group-III)ను ప్రమోషన్లలో అమలు చేయడానికి చట్టపరమైన మార్పులు చేసింది.

**ఇందులో భాగంగా:**

Ordinance No.02/2025, SC Sub-Classification Rules, 2025, APS&SS Rules, 1996కి మార్పులు

ఇది అన్నింటి ఆధారంగా ప్రమోషన్లలో ఎస్సి మూడు గ్రూపులకు రిజర్వేషన్ ఇవ్వడానికి ఈ జిఓ ద్వారా రూల్స్ మార్చారు.

1) ఎస్సి గ్రూపుల వారీగా ప్రమోషన్ రిజర్వేషన్ శాతం APS&SS Rules, Rules22లో కొత్త ఉపరూల్ చేర్చారు. ఎస్సిలో మూడు గ్రూపులకు ప్రమోషన్ రిజర్వేషన్ ఇలా ఉంటుంది:

**గ్రూప్ రిజర్వేషన్**

- Group-I - 1
- Group-II - 6.5%
- Group-III - 7.5%

మొత్తం 15% ఎస్సి రిజర్వేషన్‌ను మూడు గ్రూపులుగా విభజించారు.

2) గ్రూపుల వారీగా రోస్టర్ పాయింట్ వేరు Rule-22(e)(i) & (ii) ప్రకారం ప్రతి గ్రూప్‌కి వేర్వేరు రోస్టర్ పాయింట్లు ఉపయోగించాలి.

**అంటే:**

- Group-I కు వేరు
- Group-IIకు వేరు
- Group-IIIకు వేరు

3) అర్హులైన అభ్యర్థులు లేకపోతే Carry Forward రూల్స్ 1వ సంవత్సరం ఆ గ్రూప్‌లో అర్హులైన అభ్యర్థులు లేనప్పుడు వేకెన్సీ తర్వాతి సంవత్సరంకి Carry Forward
2వ సంవత్సరం కూడా లేకపోతే:
గ్రూప్ మార్పు విధానం:
Group-I → Group-II
Group-II → Group-III
Group-III → Feeder Category (OC/BC/others as per merit-cum-seniority)

కానీ ఎస్సికి చెందిన వేకెన్సీ కోల్పోరు. ఆ వేకెన్సీని సంఖ్యాపరంగా Carry Forward చేస్తారు. తర్వాతి సం॥లో మొదట భర్తీ చేయాలి, గత రోస్టర్‌ను పరిగణించకుండా.

**4) Adequacy ఎలా లెక్కించాలి?**

**ప్రతి కేడర్‌లో:**

Group-I కి వేరుగా Adequacy
Group-IIకి వేరుగా Adequacy
Group-IIIకి వేరుగా Adequacy
ఎస్సి మొత్తం కలిపి 15% దాటి పోకూడదు.

**అంటే:** గ్రూపుల వారీగా అర్హుల సంఖ్యను వేరు-వేరు చూసి రిజర్వేషన్ అమలు చేస్తారు.

**5) Roster Registerని ఎలా నిర్వహించాలి?**

- ప్రతి విభాగం/శాఖ పోస్ట్ వారీగా రెండు cycles (200 points) రోస్టర్ నిర్వహించాలి.
- Seniority listలో కూడా SC Group ను స్పష్టంగా పేర్కొనాలి.

ఇది ముఖ్యంగా 5 కంటే ఎక్కువ పోస్టులు ఉన్న కేడర్లకు వర్తిస్తుంది.

**6) Women Horizontal Reservation (SC గ్రూపులలో)**

ప్రమోషన్లలో మహిళలకు:

$33^{1}/_{3}$% horizontal reservation
Group-I, Group-II, Group-IIIఅన్నింటిలో వర్తిస్తుంది

**ముఖ్యమైన విషయం:**

Horizontal reservation కోసం ప్రత్యేక roster point ఇవ్వరు.

**ఉదాహరణ:** Group-Iలో RP No.2వచ్చే సరికి ఆ రోస్టర్ పాయింట్‌ను ఒక మహిళ (eligible) భర్తీ చేస్తే, ఆ గ్రూప్‌లో $33^{1}/_{3}$%సాధించినట్లు.

3 cycles వరకూ మహిళ లేకపోతే?

3rd cycleలో RP No.2 వద్ద మహిళను తప్పనిసరిగా తీసుకోవాలి, సీనియారిటీ చూడకపోవచ్చు.

**7) ఈ రూల్స్ ఎప్పుడు నుండి అమల్లోకి వస్తాయి?**

18-04-2025 నుండి అమల్లోకి (అంటే retrospective effect)

**Panels గురించి:** 18-04-2025కి ముందు చేసిన ప్యానెల్స్ → మార్చకూడదు
2024-25 ప్యానెల్స్ (తయారు చేశారా లేదా?) → కొత్త ఎస్సి గ్రూప్ రిజర్వేషన్ ప్రకారం రివ్యూ చేయాలి.

**సారాంశం మొత్తంగా**

1. ఎస్సి రిజర్వేషన్‌ను మూడు గ్రూపులుగా విడదీశారు (1%, 6.5%, 7.5%).
2. ప్రతి గ్రూప్‌కు వేర్వేరు రోస్టర్ పాయింట్లు.
3. అర్హులైన అభ్యర్థులు లేకుంటే వాకెన్సీ carry forward చేయాలి → 2వ సంవత్సరం కూడా లేకపోతే గ్రూప్ చేంజ్.
4. Adequacy calculation గ్రూపులవారీగా.
5. 200-point రిజిస్టర్ నిర్వహణ తప్పనిసరి.
6. ఎస్సి గ్రూపులలో మహిళలకు $33^{1}/_{3}$% horizontal reservation
7. రూల్స్ 18-04-2025 నుండి అమలు.
8. 2024-25 ప్యానెల్స్‌ను రివ్యూ చేయాలి.



# అందరికీ నూతన ఆశా కిరణం జొహ్రాన్ మమ్దాని

అమెరికా ఆర్థిక రాజధాని గా పేరొందిన న్యూయార్క్ నగర మేయర్‌గా భారత మూలాలున్న "జొహ్రాన్ మమ్దాని" ఎన్నిక మొత్తం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. పెట్టుబడిదారులుకు సింహ స్వప్నంగా, ట్రంప్‌కు పక్కా విరోధిగా ఎన్నికల బరిలో దిగిన డెమొక్రటిక్ పార్టీకి చెందిన సోషలిస్టు మమ్దాని అసమాన పోరాటంతో 50.4% శాతం ఓట్లతో అతి పిన్న 34సం॥ల వయసులో అఖండ విజయం సాధించి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రకంపనాలు సృష్టించినాడు అంటే అతిశయోక్తికాదు.. ఈయన విజయం అనంతరం ట్రంప్ "అమెరికా తన సార్వభౌమత్వం" కోల్పోతుంది అని ఆక్రోశాన్ని వెలిబుచ్చడంతో పాటు భవిష్యత్తులో సోషలిస్టు లది, తదుపరి కమ్యూనిస్టుల నాయకత్వంలోకి వెళుతోంది అనే ఆందోళన వ్యక్తం చేశారు. ఆ మాటకు వస్తే, ప్రస్తుతం ఒక సర్వే ప్రకారం అమెరికాలోని జెన్‌జెడ్ యువత 62% శాతం సోషలిజం రావాలని, 34% శాతం కమ్యూనిస్టులు నాయకత్వం వహించాలని కోరుకుంటు న్నట్లు తెలిపారు. అయితే పెట్టుబడీదారి దేశంలో, సామ్రాజ్యవాద అమెరికాలో అంత సులువుగా సోషలిజం కార్యరూపం దాల్చలేదు అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా, ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు మమ్దాని తోపాటు న్యూజెర్సీకి గవర్నర్‌గా ఎన్నికైన డెమొక్రటిక్ పార్టీకి చెందిన "మైక్ షెరిల్", వర్జీనియా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా భారత మూలాలన్న డెమొక్రటిక్ పార్టీకి చెందిన "గజాల హష్మీ", ఒహియో రాష్ట్రంలోని "సిన్సినాటి" సిటికి మేయర్‌గా ఎన్నికైన భారత మూలాలు ఉన్న డెమొక్రటిక్ పార్టీకి చెందిన "ఆఫ్తాబ్ కర్మ సింగ్ పురేవాల్" ఎన్నికవడం ద్వారా స్పష్టం అవుతుంది. ఇలా డెమొక్రటిక్ అభ్యర్థులు వరుసగా ఎన్నికవడం అందులో ముగ్గురు భారత్ సంతతికి చెందినవారు కావడం శుభపరిణామం. దీంతో ట్రంప్ అధికారం చేపట్టిన తరువాత కేవలం పది నెలల కాలంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల ఓటమి చెందటానికి ప్రధాన కారణం ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రమే అని ఆయనతో పాటు రిపబ్లికన్ పార్టీ కూడా ఎంత త్వరగా గుర్తిస్తే అంత మేలు...



**ఐ. ప్రసాదరావు**
యుటియఫ్ సీనియర్ నాయకులు

అసలు ఈ పరిణామాలకు కారణం, ప్రజల్లో ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలుపై వచ్చిన ఆగ్రహం ..."నో కింగ్స్" ఆందోళన ద్వారా దేశవ్యాప్తంగా గతనెలలో నిరసనలు వ్యక్తం చేశారు. జనవరిలో రెండో సారి అధ్యక్ష పీఠం అధిరోహించిన ట్రంప్ "ప్రతీకార సుంకాలతో" టారిఫ్ టెర్రరిజం సృష్టిస్తున్నాడు. వలసవాదులపై ఉక్కు పాదం మోపుతున్నాడు, హెచ్ 1 బి1 వీసాలు రగడ, "ఆపిల్" వంటి దిగ్గజ కంపెనీలతో లడాయి, వివిధ శాఖల్లో ఉద్యోగాల కోత, విద్యా శాఖపై కక్షపూరిత నిర్ణయాలు, వివిధ రాష్ట్రాలపై పోలీసు ఫోర్స్‌తో భయభ్రాంతులు సృష్టించడం, ఫండ్స్ కోత, అనేక మిత్ర దేశాలను దూరం చేసుకోవడం అన్నిటికీ మించి, గత నెల రోజులుగా "షట్ డౌన్"తో అనేక మందిని రోడ్డున పడేసిన తీరు, సగటున ప్రతీవారం 14 బిలియన్ల డాలర్ల నష్టం. అమెరికాకు ఆర్థిక నష్టం 96 వేలకోట్ల రూపాయలు వాటిల్లింది. 1800 వందల విమానాలు రద్దు అయ్యాయి. దీంతో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ట్రంప్ సపోర్ట్ చేస్తున్న "కుమో"ని పరాజయం పాలు చేయాలి అని న్యూయార్క్ ప్రజలు కంకణం కట్టుకున్నారు. దీనికి తగ్గట్టుగానే ట్రంప్ బెదిరింపులకు లొంగలేదు. ఈ కుమో గెలుపు కోసం ఎలాన్ మాస్క్ తోపాటు బడా పారిశ్రామికవేత్తలు దాదాపు 22 మిలియన్ల డాలర్లు ఖర్చు చేసారు. అయిన ప్పటికీ మమ్దాని గెలుపును నిలువరించ లేకపోవడం గమనార్హం. న్యూయార్క్ ప్రజల ఆశాకిరణంగా మమ్దాని ఉదయిం చాడు. పేద, మధ్యతరగతి ప్రజలకు గృహ వసతి ఏర్పాటు, ఇంటి అద్దె నియంత్రణ, ప్రజా రవాణా, ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కార్పొరేట్ వ్యక్తులపై అదనంగా 2% శాతం పన్ను విధించి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అందిస్తా అని, వీధి వ్యాపారులకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని, చైల్డ్‌కేర్, సామాన్య ప్రజలకు సుమారు 2 లక్షల గృహాలు నిర్మించి ఇస్తానని, సామాజిక న్యాయం, ధరల నియంత్రణ వంటి వాగ్దానాలతో సామాన్య ప్రజల విశ్వాసం గైకొనడం ద్వారా విజయ దుందుభి మోగించాడు.

ఒక్క మాటలో చెప్పాలంటే న్యూయార్క్ మేయర్ ఎన్నిక "సంపన్నులకు, సామాన్యులకు మధ్య జరిగిన యుద్ధంగా" అభివర్ణిస్తున్నారు. న్యూయార్క్ వలస వాదుల నగరం. ఈ నగరానికి ఒక వలసవాది మేయర్‌గా ఎన్నికైనాడు. వలసవాదుల సంక్షేమం కోసమే పనిచేస్తానని ఫలితాలు అనంతరం గంభీరంగా మాట్లాడి, ట్రంప్‌కు ఝలక్ ఇచ్చాడు. చిన్నతనం నుంచి అనేక వివక్షతలు చవిచూసిన మమ్దాని పేద మధ్యతరగతి ప్రజలకు బాసటగా ఉంటాడని అంటున్నారు. తన పరిపాలనా ద్వారా న్యూయార్క్ నగరం సంపన్నులదే కాదు, సామాన్యులది అని కూడా అమెరికాతో పాటు ప్రపంచానికి తెలియపరుస్తాడని పలువురు భావిస్తున్నారు.

(తరువాయి 16వ పేజీలో)

# బాలల కోసం ఆలోచిద్దాము





రెడ్డి మోహనరావు
యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి

బాలల దినోత్సవం అంటే కేవలం స్వీట్లు పంపిణీ, బహుమతులు ప్రధానం కాదు బాలల దినోత్సవం అంటే బాలల హక్కులు, బాలల విధులు, వారు ఏ విధమైన హక్కులను కలిగి ఉన్నారు అని ఆలోచిస్తే ...చదువుకోనే హక్కు, నచ్చినది చదువుకునే హక్కు, నచ్చిన మీడియంలో చదువుకునే హక్కు,స్వేచ్ఛను పొందే హక్కు, ఆడుకునే హక్కు పరిశోధనలు చేసే హక్కు, పౌష్టికాహారం పొందే హక్కు, ప్రేమను, స్నేహాన్ని పొందే హక్కు ఇవి ఎంత వరకు వారు పొందుతున్నారు అనేది ప్రభుత్వ విధానాలపై ఆధారపడి ఉంటుంది.

***నేటి బాలలే రేపటి పౌరులు*** అని నెహ్రూ దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమవుతుంది అని గాంధీజీ అన్నారంటే తరగతి గది కేవలం నాలుగు గోడలు, అందమైన బొమ్మలు, కిటికీలు, తలుపులకే పరిమితం కాదు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని గురజాడ అన్నట్లు తరగతి గది అంటే అందులో ఉండే పిల్లలు, టీచర్, సిలబస్, నేర్పించే పాఠాలు మరి అంతటి ప్రాధాన్యత కలిగిన విద్యార్థుల చదువులకు బాధ్యులు ఎవరు? దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఎవరు? పిల్లలకు ఏమి నేర్పాలి? ఎలా నేర్పాలి? అనే ప్రశ్నలు తలెత్తేటప్పుడు గుర్తుకు వచ్చేది కేవలం ఉపాధ్యాయుడు. కానీ దీనిలో ఉపాధ్యాయుని పాత్ర ఎంత? ప్రభుత్వ బాధ్యత ఎంత? ఉపాధ్యాయుని పని విధానం ఎవరి చేతిలో ఉంది? ప్రభుత్వ విధానాలు ఏమి చెబుతున్నాయి? బాలల చదువుకు ప్రాధాన్యత ఉందా? కేవలం డేటా సేకరించేదిగా ఉందా? ఇలా చాలా ప్రశ్నలు వస్తాయి ఈ ప్రశ్నలకు సమాధానం చరిత్ర చూస్తే అర్థమవుతుంది.

**ప్రభుత్వ విధానాలు:**

బ్రిటిష్ పాలన కాలంలో 1835లో బెంటిక్ కమిటీ చైర్మన్ అయిన మెకాలే భారత్‌లో ఆంగ్ల విద్యా విధానం ప్రవేశ పెడుతూ ఈ విధంగా అన్నాడు మనకు, మనచేత పాలించబడుతున్న కొట్లాదిమందికి భారతీయులకు అనుసంధానంగా ఉండే కొద్ది మందికి ఇంగ్లీష్ నేర్పాలని చెప్పారు. అంతేగాక రక్తం,రంగులో భారతీయులుగా అభిరుచులలో, అభిప్రాయాలలో బ్రిటిష్ వారిలా ఉండే పౌరులను తయారు చేయాలని చెప్పారు, అప్పటివరకు అధికార భాషగా, కోర్టు భాషగా ఉన్న పరిష్యన్ భాష స్థానంలో 1837లో ఇంగ్లీష్ ప్రవేశ పెట్టబడింది. దీనివలన వారికి కావలసిన చిన్న చిన్న సామాన్య ఉద్యోగులు తయారు తయారు కాబడినారు . కానీ, అదే ఇంగ్లీషు భాషతో చైతన్యం పొందిన భారతీయులు తర్వాత కాలంలో స్వాతంత్రం కోసం పోరాటం చేశారు.

**స్వాతంత్ర అనంతర కాలంలో**

స్వాతంత్రం వచ్చిన తర్వాత 1948లో సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ రెండు కమిషన్లు ఏర్పాటు చేసింది యూనివర్సిటీ విద్య, సెకండరీ విద్య, 14 సంవత్సరములు లోపు పిల్లలకి నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య అందించాలని ఆదేశ సూత్రాలు చేర్చారు. సార్వత్రిక ప్రాథమిక విద్యా లక్ష్యం 1960 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు కానీ నేటికీ పూర్తికానటువంటి పరిస్థితి.

1948 లో రాధాకృష్ణన్ కమిషన్ సిఫార్సులు ప్రాప్తికి యుజిసిని ఏర్పాటు చేశారు కానీ దానిని కేంద్ర మంత్రిత్వ శాఖ యాజమాన్యం కింద పనిచేయాలని షరతు దీని ద్వారా UGC స్వతంత్రంగా కాకుండా ప్రభుత్వాధీనంలో వచ్చింది. 1953లో లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెడుతూ ఐటిఐ పాలిటెక్నికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. ఇవి ఆయా కాలములో పరిశ్రమలకు అవసరమైన శ్రామికులను తయారు చేయుటకు ఏర్పడినవే.

1966లో కొఠారి కమిషన్ కామన్ స్కూల్ ప్రతిపాదన అమలు కాలేదు. త్రిభాషా సూత్రం, సెంట్రఫ్ ఎక్సలెన్సీ, యూనివర్సిటీ యాజమాన్యం ఆమోదించబడి, 1969 గజేంద్ర ఘట్కర్ కమిషన్ నిర్మించి వైస్ ఛాన్సలర్ నియామకం ఉన్నత విద్యపై ప్రభుత్వ అదుపు, ప్రతిపాదన అమలు చేశారు. ఎమర్జెన్సీ కాలంలో రాష్ట్ర ఆధీనంలో ఉన్న విద్యా విధానాన్ని ఉమ్మడి జాబితాలో చేర్చారు. తద్వారా కేంద్రం ఆధిపత్యం ప్రారంభమైంది.

1980లో నూతన విద్యా విధానం విదేశీ విద్యాసంస్థలను భారతదేశానికి ఆహ్వానించడం ప్రైవేట్ విద్యను ప్రోత్సహించడం, 2020 నూతన విద్యా విధానం ద్వారా ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం ఆధీనంలోకి తీసుకొని సిలబస్, పుస్తకాల ముద్రణ, పాఠ్యాంశాల తొలగింపు జరిగి విద్య కాషాయీకరణకు దారితీస్తుంది.

**మన రాష్ట్ర పరిస్థితి:**

మూడు రకాల పాఠశాలలు ఆరు రకాలుగా ,ఆరు రకాల పాఠశాలలో 9 రకాల పాఠశాలలుగామరి, మాతృభాష మాధ్యమం

రద్దుచేసి కేవలం భాషగా బోధించి ఇంగ్లీష్ మీడియం ద్వారా మంచి చదువులు అందిస్తామని చెబుతున్నా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గుతుంది. వీటిని పరిశీలిస్తే బాలల హక్కులు కంటే ఆయా కాలాల్లో పాలకుల ప్రయోజనాలకి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో తెలుస్తుంది.

మూర్త భావనల నుంచి అమూర్త భావనలను నేర్పడము, పాఠాలు చెప్పడమే కాదు పాఠ్యపుస్తకాలలో ఉన్నది చెప్పడమే కాదు సమాజంలోని పరిస్థితులను స్థితిగతులను పాఠాలలోకి చెప్పించి తరగతి గదిలో సమాజమును చూపించగలిగినప్పుడే విద్యార్థుల మనసులలో జరగని ముద్ర వేయగలము

సబ్జెక్టు ఉపాధ్యాయుడు కేవలం తన సబ్జెక్టును బోధించడమే కాకుండా సందర్భానుసారం సైన్సు, సోషల్, గణితము తదితర సబ్జెక్టులను మిళితం చేసే బోధన ద్వారా మాత్రమే విద్యార్థులను ఆకర్షించు గలుగుతాడు. నేడు విజ్ఞాన శాస్త్రాన్ని వివిధ శాఖలుగా విభజించి శిక్షణ ఇవ్వడం వలన విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం మొత్తం పై సమగ్ర దృక్పథం ఏర్పడదు. విద్యార్థులకు సమాజంలో తన స్థానాన్ని గురించి గాని మొత్తం స్వరూపాన్ని గురించి గానీ అర్థం చేసుకునే స్థితిని కల్పించలేము. నేడు సామాజిక చరిత్ర అధ్యయనా లను విజ్ఞాన శాస్త్రం నుండి, అర్థశాస్త్రము చరిత్ర నుండి, ఇవన్నీ రాజకీయాల నుండి విడగొట్టబడి వీటిమీద సంపూర్ణ అవగాహన లేనటువంటి విద్యార్థి ఏ విధంగా ఉత్తమైన సమాజం నిర్మాణంలో భాగస్వామ్యం కాగలడు.

కావున ఉపాధ్యాయుడు వీటిపై సమగ్ర అవగాహన కల్పించి విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించి, ఉత్తమ సామాజిక పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలి .ప్రశ్నించడం ద్వారా మాత్రమే ఉత్తమ సమాజం పునర్నిర్మించగలం. అటువంటి ప్రశ్నించే చైతన్యం తరగతి గదిలోనే కల్పించే బాధ్యత ఉపాధ్యాయులది. అలా చేసినప్పుడే సమసమాజం, సర్వతోముఖ అభివృద్ధి, అవినీతి లేని, దోపిడీ రహిత రాజ్యం నిర్మించమవుతుంది.

అప్పుడు బాలల హక్కులు కల్పించబడి ఉత్తమ పౌరులను తయారు చేయబడతారు.

## సమాజం ఆలోచనలు -కర్తవ్యం

పౌరుని హక్కులు, ఉద్యోగ ఉపాధ్యాయ హక్కులు, కార్మిక హక్కులు, మహిళలహక్కులు, ప్రజాస్వామ్య హక్కులు ఇవన్నీ మాట్లాడుతున్న వారు పిల్లల హక్కుల గురించి కూడా మాట్లాడాలి. పిల్లలకు హక్కులుంటాయని, ఆ హక్కులు వారికి కల్పించడం ద్వారానే రేపు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని, హక్కుల్ని అణచివేస్తే వాళ్లు సంఘవిద్రోహ శక్తులుగా తయారవుతారనే అవగాహన ఉపాధ్యాయులకు ఉండాలి. అలాగే విద్యా రంగంలో రకరకాల ప్రయోగాలు చేస్తున్న పాలకులకు, విద్యాశాఖ అధికారులకు కూడా ఈ స్పృహ ఉండాలి. అందుకని పిల్లల చుట్టూ పిల్లల కోసం ఒక సామాజిక ఉద్యమం జరగాలి.

---

(14వ పేజీ తరువాయి)

## జోహ్రాన్ మమ్దాని

సాక్షాత్తూ దేశాధ్యక్షుడికే సవాల్ విసిరిన సోషలిస్టు మమ్దాని ఇజ్రాయెల్ దాడులను ఖండించాడు. న్యూయార్క్ నగరంలో నెతన్యాహ్యూ కాలు మోపితే అరెస్టు చేస్తాను అని నిర్భయంగా ప్రకటించిన ధైర్యశాలి. సమసమాజం కోసం పనిచేసే సోషలిస్టు నైజం ఇలాగే ఆదర్శంగా, ధైర్యంగా ఉంటుందని తెలియజేశాడు. దేశాధ్యక్షుడు ట్రంప్‌కు, సంపన్నులకు సింహస్వప్నంగా మారాడు. అమెరికా పెట్టుబడిదారీ వ్యవస్థకు, సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా “నిప్పుకణం”గా స్వదేశంలోనే ఉదయించిన “అరుణ తారగా” జోహ్రాన్ మమ్దాని ‘స్టాట్యూ ఆఫ్ లిబర్టీ’ సాక్షిగా జనవరి మొదటి తేదీన పాలనా పగ్గాలు చేపట్టబోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఆర్థిక సామాజిక రాజకీయ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అధికారం ఉందని అహంకారంతో పోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది అని ఇటీవల కాలంలో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. ఇటీవల ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై అమెరికా ప్రజలు ఇస్తున్న తాజా తీర్పులు ఒక హెచ్చరికలా తీసుకోవాలి.. పాలకుల విధానాలు మార్చుకోవాలి. ఇక ముఖ్యంగా రాబోయే రోజుల్లో ప్రస్తుతం ఎన్నికైన ఈ ప్రజాప్రతినిధులు మెరుగైన పౌర సమాజం కోసం మూలస్తంబాలైన “ ప్రజాస్వామ్యం, సోషలిజం, సామాజిక సమగ్రత వైపు ప్రజామోదమైన నిర్ణయాలతో ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తారు అని ఆశిద్దాం.

ఇక మన దేశంలో కూడా పాలకులు తమ పాలనా పద్ధతులను విధానాలు మార్చుకోవాలి. ప్రజలకు యువతకు కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి ప్రయత్నం చేయాలి. కార్పొరేట్ సంస్థలకు వ్యక్తులకు కారుచౌకగా ప్రకృతి వనరులు దారాదత్తం చేయడం మానాలి. రాయితీలు ప్రోత్సాహకాలు తగ్గించాలి. ప్రైవేటీకరణ మానాలి. ప్రభుత్వ రంగ బలోపేతానికి కృషి చేయాలి. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, వ్యవసాయ పారిశ్రామిక రంగాలను అభివృద్ధి పరుచాలి.. స్వాతంత్ర్యం సమర యోధుల ఆశయాలు, రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చడానికి పాలకులు పారదర్శకంగా ప్రయత్నం చేయాలి. ప్రజాపయోగ విధానాలతో ముందుకు సాగాలని కోరుకుందాం. మనదేశంలో కూడా మమ్దాని వంటి సోషలిస్టు ప్రజాప్రతినిధులు భవిష్యత్తు ఎన్నికల ద్వారా చట్టసభల్లో అడుగు పెట్టే విధంగా “మనదేశ జెన్ జెడ్ యువత” ప్రజలు చైతన్యవంతమైన పాత్ర పోషించాలి అని ఆశిద్దాం....

# కథలు చదవని మనుషులు



అవి నా చిన్నప్పటి రోజులు. నేను ఐదో తరగతి చదువుతున్నాను. మా ఇంటి పక్కన ఒక పెద్దమనిషి ఉండేవాడు. ఆయన్ను అందరూ "కథల బాబాయి" అని పిలిచేవారు. పిల్లల్ని చుట్టూ కూర్చుండ బెట్టుకొని కథలు చెబుతూ ఉండేవాడు. చెప్పిన కథ చెప్పకుండా చెపుతూ ఉంటే ఎంతో ఆసక్తిగా వినేవాళ్లం. కథలో ఉండే విషయం కన్నా ఆయన చెప్పే తీరుకు మేము ఎక్కువ ఆకర్షితులమయ్యాం అని చెప్పవచ్చు. అప్పుడప్పుడు మాకు ఒక విషయం చెప్పేవాడు. 'మీరు పాఠాలు చదవకపోయినా పర్వాలేదు. కథలు మాత్రం తప్పక చదవండి. కథలు చదివినవాళ్లు మంచి మనుషులు అవుతారు' అని చెప్పేవాడు.

నేను పదవ తరగతిలో ఉండగా కథల బాబారు ఏదో జబ్బుతో కన్నుమూశాడు. ఊరి జనమంతా కన్నీరు మున్నీరై విలపించారు. మన పిల్లలకూ మనకూ ఇంక ఎవరు కథలు చెబుతారంటూ దిగులు పడ్డారు.

ఆ చిన్న వయస్సులో కథలు వింటూ పెరిగిన నేను కథల పుస్తకాలు తెగ చదివేవాడిని. క్రమక్రమంగా నవలలు, పురాణాలు శాస్త్ర గ్రంథాలు చదవడం అలవాటయింది. 50 సం॥ల కిందట కథల బాబారు చెప్పిన మాటలు అప్పుడప్పుడు గుర్తుకు వస్తూ ఉంటాయి. కథలు చదవకుండా పుస్తకాలు చదవకుండా డిగ్రీలు సంపాదించుకొని బయటకు వస్తున్న వీళ్లంతా మంచివాళ్లు కాదా? ఏమో ఆనాడు కథల బాబారు చెప్పిన మాటలు నిజమేమో అనిపిస్తూ ఉంది.

కథల్లో ఏముంది? కథా సాహిత్యం మనుషుల్ని ఇంతగా ఎందుకు ఆకర్షిస్తుంది? కథ కూడా అద్దం లాంటిదే. మనిషి అద్దంలో తన ముఖం చూసుకొన్నట్లు కథలో తనను వెదుక్కొంటాడు. తన అభిప్రాయాలు, బాధలు, మంచిచెడుల గురించి తెలుసుకొంటూ వుంటాడు. కథల్లో, కావ్యాల్లో, నవలల్లో అన్నింటిలో మనుషులే ఉంటారు. కథల్లో ఇతర జీవులు, ప్రాణంలేని బండరాళ్లు మనిషిలానే మాట్లాడతాయి. అణువణువులో మనిషి తననే వెదుక్కొంటాడు.

పుస్తకాలు చదివేవాళ్లు వంద మంది ఉన్నారనుకొంటే అందులో తొంభై మంది కథల పుస్తకాలే చదువుతుంటారు. మిగిలిన పది శాతం ఇతర పుస్తకాలు చదువుతుంటారు.

కథలు చదివేవాళ్లు జాతి, కుల, మత భేదాలు లేకుండా ఒకేలా స్పందిస్తారు. అందరూ సినిమాలకు వెళతారు. సినిమా చూసే ప్రేక్షకుల్లో ధనికులూ, పేదలూ ఉంటారు. మంచివారూ, చెడ్డవాళ్లు ఉంటారు. అందరూ ఒకేలా స్పందిస్తూ ఉంటారు. ముగింపులో చెడు ఓడిపోయి మంచి గెలుస్తుంది. ఎవ్వరూ చెడు గెలవాలని కోరుకోరు. కాని నిజ జీవితంలో బలహీనుడి వైపు ఎంత న్యాయమున్నా గెలవడు. బలవంతులు, ధనవంతులు, అధికారం ఉన్నవాళ్లు ఈ ప్రపంచంలో గెలుస్తూ ఉన్నారు. కాని కథల్లో మాత్రం ఓడిపోవాల్సిందే. ఇది మానవ జాతి ఆకాంక్ష, కోరిక, ఆశయం. ఈ ఆకాంక్షను మానవజాతి ఏదో ఒక రోజు నెరవేర్చుకొంటుంది. అయితే మనుషులు ఈ ఆకాంక్షతో జీవించాలంటే అది కథా సాహిత్యం ద్వారానే సాధ్యం. మరింత బలంగా పురికొల్పబడుతూ ఉండాలి. ఇందుకే పిల్లలు కథలు వింటూ కథలు చదువుతూ పెరగాలి.

కథా సాహిత్యం చదవకుండా పాఠ్యేతర పుస్తకాలు చదవకుండా పైకి వచ్చిన వారికి మనుషులు మనుషుల్లా కనిపించరు. డాక్టర్లకు పేషంట్లుగా, లాయర్లకు క్లయింట్లుగా, రాజకీయ నాయకులకు ఓటర్లుగా, వ్యాపారులకు కష్టమర్లుగా మాత్రమే కన్పిస్తారు. వీళ్లంతా ప్రకృతి నుండి, మనిషి నుండి ఎంత పిండుకోవాలో అంత పిండుకోడానికే చూస్తారు.

మానవ జాతిని సమాజ అభివృద్ధిని శాస్త్రీయంగా అర్థం చేసుకోకపోతే, తాలిబన్ల వంటి ఉగ్రవాదులు పుడుతూనే ఉంటారు. ప్రకృతిని ఇతర జీవజాతులను అర్థం చేసుకోలేకపోతే కరోనా లాంటి భూతాలు పుడుతూనే ఉంటాయి. అంతులేని లాభాపేక్షతో వ్యాపారులు, ఆశబోతులు ప్రకృతి నుండి మరింత పిండుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటే కరోనా కంటే ప్రమాదకరమైన జీవులు పుట్టి మానవజాతి అంతుచూస్తాయి.

ఈ భూగోళం పచ్చగా పరిశుభ్రంగా జీవంతో కళకళలాడుతూ ఉండాలంటే మనిషి మారాలి. మనుషులు మంచి వాళ్లుగా ఆలోచనాపరులుగా మారాలి. ఇది ఒక్క కథాసాహిత్యం ద్వారానే సాధ్యం.

మనుషుల ఊహలకు, కల్పనలకు, ఆకాంక్షలకు ఊపిరి పోసేవే కథలు. కథల్లో ఉన్న కల్పనలు–శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల ద్వారా వాస్తవం చేసుకొంటాడు మనిషి. ఊహలకు, కల్పనలకు ఊపిరి పోసే కథలు చదవకుండా మన విద్యార్థులకు శాస్త్రజ్ఞానం ఎలా అబ్బుతుంది? శాస్త్రజ్ఞులకు మానవతా విలువలు ఎక్కడ నుండి వస్తాయి?

మనిషి కథల గుర్రాన్ని ఎక్కి స్వారీ చేసుకొంటూ సైన్సు అనే మాయా మందిరంలోకి ప్రవేశించాలి. అప్పుడు మాత్రమే తన మానవ రూపాన్ని నిలబెట్టుకొంటాడు. లేకపోతే ఏ భూతంగానో క్రూర మృగంగానో మారిపోయి బయటకు వస్తాడు.

ఒకప్పుడు శాస్త్రాన్ని కూడా కలిపి అంతా సాహిత్యంగానే చదువుకొన్నారు. ఆధునిక కాలంలో శాస్త్రం సాహిత్యం నుండి విడగొట్టుకొన్నది. అయినా చదువుల్లో భాషా సాహిత్యాలకు, విజ్ఞాన శాస్త్రాలకు సమప్రాధాన్యతనిచ్చి చదువుకొన్నాం. ఇప్పుడు భాషా సాహిత్యాలను పక్కనబెట్టి శాస్త్రజ్ఞానం చాలు అన్నట్లుగా చదువులు సాగుతున్నాయి. ఈ చదువుల పుణ్యమే మాతృభాషల ప్రాధాన్యతలను అర్థంచేసుకోలేని మేధావులు తయారయ్యారు. ఊహలు, కల్పనలు, స్పందనలు లేని కొత్తరకపు మానవజాతి ఈ భూగోళం మీద అవతరిస్తుంది.

ఈ కొత్త రకపు మానవజాతి పుట్టింది ఈ చదువుల ద్వారా ఈ బడుల ద్వారానే. ఇది నమ్మలేని నిజం.

బాల్యంలో కథా సాహిత్యం చదవకపోవడం, పాఠ్యేతర పుస్తకాలు చదవకపోవడమనే చిన్న కారణంతో బడిమీద, ఈ నాటి చదువుల మీద ఇంత పెద్ద నిందవేయడం సబబేనా?

చిన్న మేకు టైరులో దిగితే గాలిపోయి బండి బోల్తా కొడుతుంది. బోల్టు చాలా చిన్నగా కనిపించవచ్చు. అది ఊడిపోతే ఎంత పెద్ద యంత్రమైనా ఆగిపోతుంది.

కథలు చదవకపోవడం పుస్తకాలు చదవకపోవడం చిన్న కారణమా? మనిషి గుండెల్ని తట్టి లేపేవి పుస్తకాలు. పుస్తకాలు మనతో మాట్లాడతాయి. పుస్తకానికి పాఠకుడికి మధ్య ఎవ్వరూ ఉండరు. ఏకాంతంలో పుస్తకాలు చదువుతూ స్పందిస్తూ ఉన్నప్పుడే మనిషిలో మార్పు జరుగుతూ ఉంటుంది. మంచి భావనలు నాటుకొంటూ ఉంటాయి. ఇక్కడ పరీక్షలు, మార్కుల గొడవ ఉండదు. గుర్తుపెట్టుకోవాలనే బాధ ఉండదు. ఇష్టపూర్వకంగా ఆనందంగా ఆసక్తిగా చదివే పుస్తకాలే మనిషిని మానవతా సింహాసనంపై కూర్చుండబెడతాయి. మహనీయు లుగా మారుస్తాయి.

'మానవుడు సృష్టించిన వాటిలో గొప్పది ఏది అని అడిగితే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా పుస్తకం అని చెబుతాను' అన్నాడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. 'తుపాకీ కంటే గొప్ప ఆయుధం పుస్తకం' అన్నాడు లెనిన్. 'శారీరక ఆరోగ్యానికి వ్యాయామం ఎలా అవసరమో మానసిక ఆరోగ్యానికి పుస్తక పఠనం అంతే అవసరం' అన్నాడు మానసిక శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్. 'నాకు కోటి రూపాయిలిస్తే ముందు గ్రంథాలయాన్ని పెడతాన'న్నాడు గాంధి. 'ఒక పిల్లవాడికి మీరు ఇవ్వాల్సిన గొప్ప బహుమతి పుస్తకమే'నంటాడు విన్‌స్టన్ రస్సెల్.

ప్రపంచాన్ని తిరిగి చూడాలన్నా, భూత భవిష్యత్తు కాలాల్ని దర్శించాలనుకొన్నా ముందు గ్రంథాలయమనే జ్ఞాన మందిరాన్ని సందర్శించాలి.

– 'జనవిజ్ఞానం' సౌజన్యంతో

## కాగితాలపల్లి నరసింహారావు మృతి
### మూడుల లక్షల చెక్ కుటుంబ సభ్యులకు అందజేత



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మామిడి కుదురు మండలంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ లూటుకుర్రు పాఠశాలలో పనిచేస్తూ గుండెపోటుతో మరణించిన యుటిఎఫ్ సీనియర్ కార్యకర్త, మండల స్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వహించిన కాగితాలపల్లి నరసింహారావు గారి సంతాప సభ వారి స్వగృహం మామిడి కుదురు నందు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్ కేశవరావు గారి అధ్యక్షత జరిగింది.

కుటుంబ సంక్షేమ పథకం చెక్ మూడు లక్షల రూపాయలు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు.

ఈ సమావేశంలో మండల అధ్యక్షులు జి.నాగేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు కే. సత్యనారాయణ ఏ కొండయ్య, అల్లవరం యుటిఎఫ్ నాయకులు కే ఎన్ వి సత్యనారాయణ, రాజోలు నుండి ఉండవల్లి శ్రీనివాస్, డి సత్యనారాయణ మరియు రాజోలు, పి.గన్నవరం, కాట్రేనికోన, అల్లవరం మండలాలకు చెందిన కే. శ్రీనివాస్, అంజిబాబు, జి. హెచ్. ఎం.లు జి. నాగప్రసాద్, పి.సోమేశ్వరావు, కే రాంకుమార్, కె.అరుణ జ్యోతి తదితరులు పాల్గొని నరసింహారావు గారి సేవలను కొనియాడారు. నరసింహ రావు గారి బంధువులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న :** నేను 24 సం॥ల స్కేలు తీసుకుని పదోన్నతి పొందాను. 2022 పిఆర్‌సిలో 30 సం॥ల ఇంక్రిమెంట్ ఇచ్చినందున పదోన్నతి పోస్టులో 6 సం॥ల స్కేలు వర్తిస్తుందని అంటున్నారు. వాస్తవమేనా?

– **జి.రాధాకృష్ణయ్య,** చిత్తూరు

**జవాబు :** వాస్తవం కాదు. జిఓ ఎంఎస్ నం.1 ఆర్థిక; తేదీ. 17.01.2022నందు పేరా 10.2లో The Employees after availing the benefit of SPP-II are not eligible for the Automatic Advancement Scheme on their further promotion అని పేర్కొనబడింది. కావున క్రింది పోస్టులో 24 సం॥ల స్కేలు తీసుకుని పదోన్నతి పొందితే పదోన్నతి పోస్టులో 6 సం॥ల స్కేలు రాదు.

**ప్రశ్న :** ఒక ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణించారు. ఆయనకన్నా పెద్ద అయిన ఒక సోదరుడు అవివాహితులుగా ఉన్నారు. ఎలాంటి సంపాదన లేదు. మరణించిన ఉద్యోగిపైనే ఆధారపడి ఉన్నారు. ఆయనకు కారుణ నియామకం వర్తిస్తుందా? ఉద్యోగి కన్నా చిన్నవాడు అయితేనే కారుణ్య నియామకం ఇస్తారంటున్నారు. వివరణ ఇవ్వగలరు.

– **బి.నరసింహారావు,** నెల్లూరు

**జవాబు :** ఉద్యోగి మీద పూర్తిగా ఆధారపడి అవివాహితుడైన సోదరుడు అయితే సరిపోతుంది. చిన్నవాడే అయి ఉండాలనే నిబంధన తొలగించబడింది. ఆ మేరకు జిఓ ఎంఎస్ నం.18 జిఏడి, తేదీ.06.02.2023 ద్వారా సవరణ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

**ప్రశ్న :** వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుంటే సర్వీసు వెయిటేజీ ఎంత ఇస్తారు.

–**ఎస్.కె.ఖాసిం,** కడప

**జవాబు :** సూపరాన్యుయేషన్‌కి, వాలంటరీ రిటైర్‌మెంట్‌కి మధ్య ఎంత సర్వీసు ఉంటే అంత సర్వీసును 5 సం॥ మించకుండా వెయిటేజీ ఇస్తారు.

**ప్రశ్న :** ఆదాయపుపన్ను ఉద్యోగి జీతంలో నుండి మినహాయించిన తరువాత క్వార్టర్లీ టిడిఎస్ ఎవరు చేయించాలి? ఉద్యోగి చేయించుకోవాలా?

– **బి.కత్యాయని,** విజయవాడ

**జవాబు :** ఉద్యోగుల జీతము నుండి మినహాయించిన ఆదాయపుపన్ను క్వార్టర్లీ టిడిఎస్ చేయించవలసిన బాధ్యత పూర్తిగా డిడిఓలదే.

**ప్రశ్న :** 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఉద్యోగి ఈ-ఫైలింగ్ చేయించుకోలేదు. ఇప్పుడు చేయించుకోవచ్చా?

– **కె.ఎస్.ఆర్.మూర్తి** విజయవాడ

**జవాబు :** చేయించుకోవచ్చు. అయితే కొంత అపరాధ రుసుము చెల్లించవలసి ఉంటుంది.

## యుటియఫ్ ఆత్రేయపురం మండల శాఖ దాతృత్వం



ఆత్రేయపురం మండలం మెర్లపాలెం అరుంధతిపేట నందు జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో రెండు ఇల్లులు దగ్ధమయ్యాయి. ఆ రెండు ఇల్లులు పూర్తిగా దగ్ధం అయ్యి కనీస సామానులు తీసుకోలేని పరిస్థితుల్లో కట్టు బట్టలతో బయటికి వచ్చి వారి ప్రాణాలను కాపాడుకున్నారు.

ఈ పరిస్థితుల్లో యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు వెంటనే స్పందించి ఆ ఇరు కుటుంబాలను కలిసి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి, మీకు సహాయ సహకారాలు అందించడానికి యుటియఫ్ మండల శాఖ ముందు ఉంటుందని తెలియజేయడం జరిగింది.

రాష్ట్ర కార్యదర్శి శ్రీ జ్యోతి బసు గారు, జిల్లా ఎఫ్.డబ్ల్యుఎస్. డైరెక్టర్ ఎస్.వి.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్ గారు, మండల అధ్యక్షులు టి. రామకృష్ణ గారు పర్యవేక్షణలో యుటియఫ్ మండల ఆర్థిక సహకారంతో ఆ ఇరు కుటుంబాలకు కాయగూరలు, కిరాణా, రగ్గులు, వంట పాత్రలు, బియ్యం బస్తాలు అందించి ఆ కుటుంబానికి మనోధర్యం కల్పించడమైనది.

# "అల"



చిలుకూరి శ్రీనివాసరావు
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

భర్త సరసాలకు నవ్వుకుంటూ సిగ్గుతో గబగబా గదిలోంచి వచ్చేసింది లత. లతా! అంటూ ఆబగా ఆమె వెనకాలే వచ్చిన భర్త అరుణ్ పడిమీద ఆగిపోయాడు. అరుగు మీద కూర్చున్న సత్యవతి మొగుడూ పెళ్లాల ముచ్చట్లు చూసి మురిసిపోతోంది. ఆమె లతకి అత్తయ్య. భార్యా భర్తల మధ్య ఇలాంటి అనురాగం కోసమే ఆమె ఎంతో కాలంగా ఎదురు చూస్తోంది. ఛానాళ్ల తరువాత ఆఇంట్లో మళ్లీ చిరునవ్వుల చిగురిస్తున్నాయి. కొత్త మమతల మొలుస్తున్నాయి. ఇంతలోనే కాస్త మాసిన గడ్డంతో నీరసంగా అడుగులు వేసుకుంటూ వచ్చి ఓ వ్యక్తి వాళ్లెదుట ప్రత్యక్షమయ్యాడు. అతన్ని చూసి ముగ్గురూ నిశ్శేష్ఠులైపోయారు. ఒక్కసారిగా ఆనందం ఆవిరైపోయింది.

అది వాళ్ళందరికీ ఆనందపడాలో... బాధపడాలో తెలియని మీమాంసస్థితి. లత అక్కడే ఉన్న స్తంబానికి జారుకుంటూ సతికిల పడిపోయింది. అరుణ్ ఉన్నపళంగా కుర్చీలో కూలపడ్డాడు. సత్యవతి తనకళ్లను తానే నమ్మలేక బిత్తరపోతోంది. క్షణాలన్నీ మూగ బోయాయి. ఎవరి పెదాలు పెగలడం లేదు. వాళ్ళ మూడేళ్ళ బాబు "అమ్మా! ఎవరీ అంకుల్" అని పదేపదే అడిగినా ఆమె నుంచి ఎలాంటి స్పందనా లేదు. "డాడీ ఈ అంకులెవ్వరని" అడుగుతున్నా అరుణ్ కూడా కిమ్మనడం లేదు. ఇదే ప్రశ్న నాయినమ్మనీ అడిగాడు."ఒరే బాబు నువ్వు లోపలకెళ్లి ఆడుకో!" అని చెప్పి పంపిస్తుంది ఆమె. కళ్ళెదుట కనిపిస్తున్న దృశ్యానికి ఎలా స్పందించాలో తెలియక ఆ అరుగుమీదే నిస్తేజంగా కూర్చుండి పోయాడు ఆ వచ్చినతను.

×××

సాగర్ సత్యవతికి ఒగ్గానొక కొడుకు. చిన్నప్పుడే తండ్రి చనిపోయాడు. అన్నీ తానై, కష్టపడి తన్ని చాలా ముద్దుగా పెంచింది తల్లి. సొంత ఇల్లు,రెండెకరాల పొలం, చేపల వేట సాగర్‌కి వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తులు. ఇటు వ్యవసాయం, అటు మరపడవ ద్వారా చేపల పట్టి అమ్మే వ్యాపారం. రెండు చేతులా కొడుకు సంపాదనా, ప్రయోజకత్వం చూసి పొంగిపోతోంది సత్యవతి. యీడు రావడంతో సాగర్ కి తగిన పిల్లను చూసి పెళ్లి చేసేసింది.ఆ అమ్మాయే లత."యీడు జోడు చక్కగా కుదిరింది" అనుకుంటున్నారు ఇరుగుపొరుగు. ఏలోటు లేకుండా వాళ్ళ సంసారం హాయిగా గడుస్తోంది. లత, సాగర్ అన్యోన్యానికి ఒక బాబు కానుయ్యాడు. పాలపొంగుల్లా నవ్వులు కురుస్తున్న ఇంటి ఆనందానికి అర్థాంత రంగా ఒక బ్రేక్ పడింది. కడలిలో అర్థాంతరంగా పుట్టిన తుఫాన్ ఆ ఇంటికి విషాదాన్ని మోసుకొచ్చింది. చేపలు వేటకెళ్లిన సాగర్ మరో ముగ్గురు పడవతో గల్లంతయ్యారు. రాకాసి అలలు వాళ్ళను మింగేశాయని, వాళ్ళ మరణాన్ని ధృవపరుస్తూ వర్తమానం.

ఊహించని ఈ సంఘటన కుటుంబ సభ్యులను అనంత దుఃఖ? సాగారంలో ముంచేసింది. నెలలు గడిచినా కుటుంబ సభ్యులు కోలుకోలేకపోతున్నారు. వాళ్ల కళ్ళల్లో దుఃఖ తుఫాన్ ఇంకా చెలరేగుతూనే ఉంది. సాగర్ జ్ఞాపకాల నుంచి లత బయట పడలేక పోతోంది. పదే పదే భర్త జ్ఞాపకాలు తలుచు కుంటూ అదే వ్యాపకంగా రోధిస్తోంది. అప్పటికి వాళ్ళ బాబు వయస్సు ఏడాది. కొడుకు పోయా దన్న దుఃఖం, ముక్కుపచ్చలారని మనుమడు, కోడలు భవిష్యత్తేంటనే ప్రశ్న సత్యవతిని దహించేస్తున్నాయి. వయస్సు అనుభవాల సారం కనుక... కోడలు కంటే కాస్త ముందే కొలుకుని గుండె నిర్బరం చేసుకుంది సత్యవతి. కోడలు లతను మాతృ మమకారంతో

ఓదారుస్తోంది. ఒకడుగు ముందుకేసి ఆమెకు మళ్లీ పెళ్లి చేయాలనే తలంపుకొచ్చింది. మనసులో మాట కోడలికి చెప్పింది. మనసంతా సాగర్ జ్ఞాపకాలతో నింపేసికున్న లత మరోసారి పెళ్లికి ససేమిరా! అని తెగేసి చెప్పేసింది. "సాగర్ పసితనంలోనే వాళ్ల నాన్న పోయాడు. మగతోడు లేకుండా, ఇంటికి మగ దిక్కు లేకుండా వాణ్ని పెద్ద చేయడానికి ఎన్ని కష్టాలు పడ్డానో ఆభగవంతుడికే తెలుసు. అలాంటి బాధలు నువ్వు పడకూడదనేది నా తపన. పోయినవాడు మళ్లీ తిరిగొస్తాడా? నేను అనుభవంతో చెప్తున్నాను. నీకు, నాకు బొలెడంత భవిష్యత్తున్న మనవడికి, యీ ఇంటికి ఒక మగ ఆసరా కావాలి!నువ్వు ఎవర్ని పెళ్లి చేసుకుంటే...వాడే నాకొడుకౌతాడు, కాలం ఎల్లకాలం ఒక్కలా ఉండదు.

నీవు చదువుకున్న దానవు. దీర్ఘదృష్టితో ఆలోచించు,ఈకుటుంబ దిశా నిర్దేశం నీ నిర్ణయం మీద ఉంది "అంటూ తన పెద్దరికాన్ని, ఉన్నతిని,భవిష్యత్ కర్తవ్యాన్ని కోడలు ముందుంచింది. ఆలోచనల సుడిగుండాల భ్రమణాలలో, మీమాంసల ఒత్తిళ్లలో న ఊగిసలాడు తున్న లత స్వీయనిర్ణయం తీసుకోలేని స్థితిలో అత్తయ్య మాటకి విలువిచ్చింది. సత్యవతి అనుకున్నదే తడవుగా తమ దగ్గర బంధువులకు బాగా పరిచయం ఉన్న వ్యక్తిని చూసి ఉభయాంగీ కారంతో పెళ్లి చేసేసింది. అతను అరుణ్. సామాజిక స్పృహ, అభ్యుదయ భావాలున్న వ్యక్తి.

సత్యవతి కోరిక మేరకు పెళ్లి తరువాత అరుణ్ కాపురానికి ఈ ఇంటికే వచ్చేసాడు. తనది కొరియర్ ఆఫీసులో గుమస్తా ఉద్యోగం. ఇక్కడకొచ్చాక వీళ్లకున్న వ్యవసాయాన్ని కూడా చూసుకుంటున్నాడు. అరుణ్ చలాకి, మంచితనం కొద్ది కాలంలోనే అతనికి బాబుని సత్యవతిని దగ్గర చేసేశాయి.

లత పెళ్లయితే చేసుకుంది కానీ సాగర్ జ్ఞాపకాల పొదిలి లోంచి ఇంకా బయటికి రాలేకపోతోంది. అందుకే అరుణన్‌తో అంటీ ముట్టనట్టే ఉంటోంది. తనదైన లోకంలో ఆలోచిస్తూ ముభావంగా ఉంటున్న లతలో మార్పు కోసం అరుణ్ ప్రయత్నిస్తూనే ఉన్నాడు. సత్యవతికి అనుకున్నట్టుగానే అరుణ్ లో కన్న కొడుకే కనిపిస్తున్నాడు.

అరుణ్ బాగా చదువరి. ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర నిర్వహిస్తుంటాడు. అప్పుడప్పుడు హాస్యోక్తులతో చెప్పే కథలు,లోక విశేషాలు, ఆలపించే ఉద్యమ గీతాలు వాళ్లను బాగా ఆకట్టుకుంటున్నాయి. తనకు దగ్గరవ్వడానికి కాకుండా గాయపడ్డ తన హృదయాన్ని మాన్పడానికి అరుణ్ చేస్తున్న ప్రయత్నాలను లత గమనిస్తోంది. సేవా భావం, చురుకు,మంచితనం వంటి సుగుణాలు పుణికి పుచ్చుకున్న అరుణ్ వ్యక్తిత్వం నెమ్మదిగా లతలో అతని పట్ల గౌరవభావం పెంచుతోంది. ఒకరోజు అరుణ్‌కి ఫోన్ వచ్చింది. అది తన డిగ్రీ స్నేహితుడు సందీప్." ఒరే అరుణ్ నువ్వు చెప్పాపెట్టకుండా పెళ్లి చేసేసుకున్నావు, మేమేమైపోవాలిరా?" అన్నాడు.

"అనుకోకుండా జరిగి పోయింది సందీప్!, అందుకే ఎవ్వరినీ పిలవలేక పోయా"న్నాడు అరుణ్. "అదికాదులే! రెండో పెళ్ళావిడటగా? పైగా పిల్లలట, కట్నం భారీగా ముట్టజెప్పుంటారులే! అందుకే గుట్టు చప్పుడు కాకుండా చేసేసుకున్నావ"ంటూ ఎద్దేవా చేశాడు. కోపాన్ని తమాయించుకున్న అరుణ్ తనదైన శైలిలో బదులిచ్చాడు. "పెళ్లిళ్లలో రెండోసారి,మూడోసారని లెక్కలుండవు, ఇష్టపడిన ఇద్దరు మనుషుల మద్య,రెండు మనసుల మద్య ఎప్పుడైనా? ఎక్కడైనా పెళ్లి జరగొచ్చు. అనుబంధాలకోసం బంధాలు తప్ప, ఆడంబరాలు కోసం కాదు. పెళ్లనేది కలిసి బతకడం కోసం ఓ తంతేకాని, లాంఛనాల పేరుతో సాగే స్థోమతల తూకం కాదు. ఐనా నీకివి అర్థం కాదులే" నేసరికి అవతల ఫోన్ కాల్ కట్టయింది. ఈ మాటలు పక్కగదిలో ఉన్న లత చెవిని పడ్డాయి. తనకోసం అరుణ్ ఇంత త్యాగం చేస్తున్నాడా?అయ్యో! అన్న ఆలోచనలో పడింది. మరుపు మానవ సహజం కదా?కాలం ఎంతటి గాయాన్నైనా మాన్పుతుంది.

నెమ్మదిగా లత పెదాలపై నవ్వు చిగురిస్తోంది. ముఖంలో ఆనందం విరుస్తోంది. అరుణ్ మాటల్లో మాట కలుపోతోంది. టీ,టిఫిన్ అన్నీ ఇదివరకెప్పుడూ లేనట్టుగా చేతికందిస్తోంది. లతతో వస్తున్న మార్పుకి అరుణ్ ఉప్పొంగిపోతున్నాడు. వాళ్ళిద్దరి మద్య చనువు పెరగడం చూస్తున్న సత్యవతి తమ ప్రయాస వృథా కాలేదని మురిసిపోతోంది. ఇన్నాళ్లు తన మనస్సులో పేరుకుపోయిన మాటల దొంతర్లను లత మనస్సు నిండా గుప్పేయాలనుకున్నాడు సాగర్. అందుకు ఆమె కూడా సంసిద్ధురాలౌతోంది. ఆరోజు ఆఫీస్ నుంచి పెర్మిషన్ తీసుకుని సాయంత్రం తొందరగా ఇంటకి చేరిపోయాడు అరుణ్. అతని ముఖం కొత్త కాంతులతో వెలిగి పోతోంది. సిగ్గులు విరబోసుకుంటున్న లతలో కూడా అదే తేజస్సు. వచ్చి రాగానే గుమగుమలాడే వేడివేడి చాయ్ అరుణ్ అరుణ్ చేతికి అందించింది లత ముసి ముసి నవ్వులతో... వాళ్ళ మద్య సరదాగా మొదలైన కబుర్లు వర్షం సరసం పూయించగా.... సిగ్గుతో లత తన ముఖ కమలాన్ని హృదయ సరోవరంలో దాచేసుకుని గబగబా బయటకు వచ్చి పడిమీద స్తంభం చాటుకు చేరింది. తన్ని నిలువరించడానికి కొంగు పట్టుకునే ప్రయత్నం చేస్తూ ఆమెను వెంబడిస్తూ పడి మీదకు వచ్చాడు. పడి మీద ఉన్న సత్యవతి వీరి ముచ్చట్లకు ఆనంద పడుతోంది. ఇలా అక్కడ ఆనందం వెల్లి విరుస్తుండగా ... చేపల వేటలో చనిపోయాడనుకున్న సాగర్ ఆగమనం వాళ్లని హతాసుతులు చేసింది.

××××

సాగర్‌ని చూసి కాసేపు క్షణాలు మూగబోయాయి ఎక్కడ వాళ్లు అక్కడే సతికల పడ్డారు.

కాసేపటికి సత్యవతి తేరుకుని "రా!నాయనా!"అంటూ కొడుకుని దగ్గరకు తీసుకొని అమాంతంగా కౌగిలించేసుకుంది.మాతృ వాత్సల్యంలో ఒళ్ళంతా తడిమేసి ముద్దులతో పులకించిపోతోంది. ఇకలేడనుకున్న కొడుకు ఒక్కసారిగా కళ్లెదుట నిలవడంతో ఆమె సంభ్రమాశ్చర్యాలకి అంతేలేదు. కాసేపు కన్నీళ్లే భాషగా వాళ్ళిద్దరూ పలకరింపులతో పులకించి పోయారు. ఇద్దరూ మాటల్లోనే పడిమీదే తీరారు. "ఇన్నాళ్లూ ఏమైపోయ్ రా! నాన్నా!" అంటూ తల్లి సత్యవతి మొఖమంతా నిమురుతోంది.

మాతృవాత్సల్యంలో సేద తీరుతున్న సాగర్ జరిగిన వృత్తాంతాన్ని వివరిస్తున్నాడు. " వేటకు బయలుదేరిన మేము మూడవ రోజుకి సముద్రం మద్యకు చేరుకున్నాం!ఉన్నట్టుండి అలల రూపంలో తుఫాన్ చెలరేగింది. తప్పించుకునే ప్రయత్నంలో పడవ యంత్రం చెడిపోయింది. వెనువెంటనే వచ్చిన మరో కెరటం తాకిడికి పడవ బోల్తా పడింది. మేమంతా సముద్రంలో తలో దిక్కుకీ కొట్టుకు పోయాం. అదృష్ట శాత్తూవు పడవలో ఉండే ట్యూబ్ నా చేతికి దొరికింది. దాన్ని పట్టుకుని రెండు రోజులు ఈదుకుంటూ ముందు కెళ్ళాను. సుదూరంగా ఒక ఒడ్డు కనిపించింది. హమ్మాయ్య అనుకునేలోపే మద్యలో ఒక పడవ కనిపించింది. వాళ్ళు నన్ను రక్షించి వాళ్ల స్థావరానికి తీసుకెళ్లారు.

అది తీరానికి దూరంగా ఉన్న కొండల్లో అడవి ప్రాంతము. గుడారాలలో గుంపులుగా ఉన్న దళాలు,వారితో ఆయుధాలు... అప్పుడు నాకు అర్థమైంది. నేను శ్రీలంకలో ఉగ్రవాదులు చేతులకి చిక్కిపోయానని. వారం రోజులు వాళ్ళు కాస్త ఇబ్బంది పెట్టినా?నా వంటా వార్పు చూసి వాళ్ల ముఠాకి నన్ను వంట మెస్త్రిని చేసేశారు. వాళ్ల దగ్గర చాలా రకాల ఆయుధాలున్నాయి. చుట్టూ ఆయుధాలతో పహారా కాసే సభ్యులు. చీమ కూడా అక్కడ నుంచి తప్పించుకోలేదన్నట్టు ఉంటుంది. చేపలు వేటకు కూడా నన్ను తీసుకెళ్ళేవారు. పడవలో నాకు కాపలాదారులు పెట్టేవారు. నేను బ్రతికున్నానని మీకు కనీసం సమాచారం చేరవేసే అవకాశం కూడా లేదు. బతికున్నన్నాళ్లు ఇక వీళ్ళదగ్గరే బంధీ అనే నిర్ణయానికొచ్చేశాను నేను. క్షణమొక యుగంగా రెండేళ్లు గడిపాను. వేరే చోట నుంచి దళం సభ్యులు వస్తున్నారని వాళ్లకు వర్తమానం అందింది. వాళ్ళ ఆహారం కోసం అర్జంటుగా నన్ను చేపలు వేటకు పంపారు. ఆసమయానికి అక్కడున్న ఇద్దరు సాయుధులు నా వెంట కాపలా వచ్చారు. వాళ్లకు ఈతరాదని, సముద్రంలో ప్రయాణం చేసిన అనుభవం లేదని, భాష వేరైనా వాళ్ళ మాటలు ద్వారా నాకు అర్థమైంది. సముద్రం ఉగ్రరూపంలో ఉంది. తుఫాన్ సన్నగా మొదలౌతోంది. తాను వీళ్ళ చెర నుంచి తప్పించుకోవడానికి ఇదే అదననుకున్నాను. ఒక ఉపాయాన్ని పన్నాను. కావాలని సముద్రం మద్యకు పడని తీసుకెళ్ళాను. ప్రవాహ ఉధృతికి నావ బోల్తా పడింది. నాతో వచ్చినవాళ్ళు జల సమాధైపోయారు. గతానుభవంతో మళ్లీ ట్యూబ్ తీసుకుని తీరాన్ని వెతుకున్నాను.

తమిళనాడు నేలపై చేరాను. ఏ తుఫాన్ ఐతే నన్ను గల్లంతు చేసిందో! మళ్ళి అదే అల నన్ను బందీల నుంచి విడిపించి తీరాన్ని పడేసింది. జరిగిన విషయం తెలుసుకున్న తమిళ జాలర్లు కడుపునింపి,నన్ను జాగ్రత్తగా మన ఊళ్లో దించి వెళ్లార"ని చెప్పాడు సాగర్. పూర్తయ్యాక నిట్టూరుస్తూ నిస్సహాయస్థితిలో అరుగుమీంచి లేచి గమ్యం తెలియని గమనానికి దారితీయబోయాడు. అతని భుజంమీద చేయదిమి యధాస్తానంలో కూర్చోపెట్టేసింది తల్లి. ఇప్పుడక్కడున్నది మూడేళ్ళ బాబు,లత,సాగర్ అరుణ్,సత్యవతి. ఎవరు?ఎవరికి ఏమౌతారు? ఏ బంధాలుండాలి?ఏ బంధాలు తెగిపోవాలి? ఇప్పుడీ ఇల్లెవరది? ఇలాంటి కోకొల్లలు ప్రశ్నలతో హృదయాలు బరువెక్కి పోయాయి. సమయం అర్ధరాత్రి దాటిపోయింది.

ఆలోచన ప్రవాహాల్లో కొట్టుకుపోతూ అలసిసొలసిన వారు, వాళ్లకు తెలియకుండానే కూర్చున్నచోటే నిద్రలోకి జారుకున్నారు.

×××

తెల్లవారింది!కానీ,అక్కడ అరుణ్ లేడు. బయటకి వెళ్లుంటాడని అనుకున్నారు. రాత్రి పొద్దుపోయినా ఇంటికి రాలేదు. ఇంటిల్లపాటి అతనికోసం ఎదురు చూస్తున్నారు. రెండ్రోజులు,మూడ్రోజులు, వారం, పదిరోజులు గడిచాయి. ఎక్కుడా అతని ఆచూకీలేదు. పదిహేనురోజుల తరువాత ఒక పోస్టు వచ్చింది. అది అరుణ్ దగ్గర నుంచే.

సాగర్ కవర్ విప్పాడు. అందులో ఒక ఫోటో, ఒక లెటర్ ఉన్నాయి. సాగర్ లెటర్ చదవడం మొదలు పెట్టాడు. సత్యవతి, లత ఆతృతగా వింటున్నారు." ప్రియమైన అమ్మకు పాదనమస్కారాలు. శ్రీ,శ్రీమతి సాగర్,లతా దంపతులకు కూడా నమస్కారాలు, నేను ఎక్కడికి వెళ్ళాను? ఎందుకు వెళ్లి పోయాను? మీ సందేహాలన్నీ నివృత్తికి కావాలంటే నా జీవితం మీముందుంచాలి. నాకు పదవ ఏటనే అమ్మా, నాన్న దూరమయ్యారు. ముందు అమ్మ, బెంగ పెట్టుకుని తరువాత నాన్న చనిపోయారు. అప్పటి నుంచే నాకు జీవితంలో కష్టాలు మొదలయ్యాయి. నా బాగుబోగులన్నీ మా మామయ్యే చూసుకున్నారు. ఆయనది పట్నంలో ఉద్యోగం. కాస్త స్థితిమంతులు కూడా. నన్ను హాస్టల్లో ఉంచి చదివించారు. వాళ్ళకి ఒక అమ్మాయి స్వప్న. తను నా కంటే రెండేళ్లు చిన్నది. వాళ్ళ హోదాకి తగ్గట్టు కార్పొరేట్ స్కూళ్ళు, కళాశాలల్లో చదువుకొంది. సెలవుల్లో మామయ్య ఇంట్లో నేను,స్వప్న ఆడుతూ, పాడుతూ స్నేహంగా గడిపేవాళ్ళం. ఆ ఇంటికెళ్లడానికి హాస్టల్ నుంచి ఏడాదంతా ఆశగా ఎదురు చూసేవాణ్ని. నేను,స్వప్న ఇద్దరూ పెద్దవాళ్ళయ్యాం.ఒకరంటే ఒకరికి బాగా ఇష్టం, గౌరవం.

మామయ్యకు మొదట్నుంచీ హోదా, అధికారం, ఆస్తులంటే మమకారం. స్వప్నకు పెద్ద సంబంధం చేయాలనేది ఆయన నిర్ణయం.తన మనస్సులో కోరిక చెప్పి పెంచిన బంధాన్ని తెంచుకో కూడదని నేను, తండ్రికి తన ఇష్టాన్ని చెప్పలేక స్వప్న ప్రేక్షక పాత్ర వహించేశాం.మామయ్య కోరిక నెరవేరింది. స్వప్నకు విదేశాల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న ఇంజినీర్ తో వైభవంగా పెళ్లి జరిగి పోయింది. నేనేమీ నిరాశ పడలేదు. పేదరికం,ఆకలి నాకు చిన్నప్పుడే బతుకు సారం నేర్పింది. ఆదర్శమైన వివాహం చేసుకోవాలి!

అనాథనైన నా పెళ్లి ఓ కుటుంబంలో వెలుగునింపాలి! అనేది నా సంకల్పం. ఆ సంకల్ప సాకారమే లతతో పెళ్లి. మామయ్య నా పెళ్లిని పూర్తిగా వ్యతిరేకించారు. ''రెండో పెళ్లమ్మాయిని చేసుకుంటావా? నీ కర్మ,కొందరి జీవితాలు బాగుచేయలేం, అంతే!"ని నన్ను వాళ్ళింటికి దూరం చేసేశారు. 'తానొకటి తలిస్తే, దైవం మరొకటి తలిసినట్లు' నా పెళ్ళైన కొద్ది రోజులకే ఒక యాక్సిడెంటులో స్వప్న భర్త ప్రాణాలు కోల్పోయాడు.

మరణ వార్త విన్న మామయ్య తట్టుకోలేక గుండెపోటుతో చనిపోయారు. అత్త అనారోగ్యవంతురాలైంది. వాళ్ళ పరిస్థితులన్నీ తారుమారైపోయాయి. స్వప్న బీ తల్లిని చూసుకుంటూ దుర్భరంగా బతుకుతోంది. నిన్న మొన్నటి వరకూ స్వప్నకు నేను ఏమీ చేయలేకపోతున్నాననే బాధ ఉండేది. సాగర్!మీ తిరిగి రాక ... స్వప్న కుటుంబంలో వెలుగు నింపింది. ఇప్పుడు నేను స్వప్నను పెళ్లి చేసుకున్నాను. ఫోటో కూడా మీకు పంపిస్తున్నాను. పెంచిన మామయ్య ఇంటి రుణం తీర్చుకునే అవకాశం నాకు మీరు ఈవిధంగా కలిపించారు. చిన్నప్పుడే నాకు తల్లి దూరమైంది. కానీ అక్కడున్నన్నాళ్లూ మాతృమమకారం అంటే ఏంటో రుచి చూశాను.మళ్ళీ జన్మంటూ ఉంటే సత్యవతమ్మ కడుపునే పుట్టాలని కోరుకుంటున్నాను."

×××

ఇలా ఉత్తరం లో అక్షరాలు చదువుతూంటే గుండెల్లో బరువు రాళ్లను వేటినో ఒక్కొక్కటిగా తీసేస్తున్నట్లు తేలికౌతున్నారు వాళ్ళు. కళ్ళల్లో తెలియని ఆనందం పెల్లుకుబుతోంది

×××

సాగర్ ఉత్తరం చదవడం ఇంకా కొనసాగిస్తున్నాడు.

"విధి చాలా విచిత్రమైంది, అది పన్నిన సమస్యలు కాలంతో అదే పరిష్కరిస్తుంది. ఒక ఆడా,మగ జీవితాంతం కలిసుండే ఒడంబడికే పెళ్లి. ఒకరికొకరు అర్థం చేసుకునే పరిణితి, సంసారంలో తలెత్తే సమస్యలు పరిష్కరించుకునే నేర్పు ఓర్పు ఉంటే చాలు. జీవితమంటే గడిచిన గతాన్ని తవ్వుకోటం కాదు. వర్తమానం ఆనందంగా గడపడం. అందమైన భవిష్యత్తు నిర్మించుకోవడం. సంతోషం బైటదొరికే వస్తువు కాదు.అది మనలో మొగ్గతొడిగి ఉంటుంది. మనసుల్ని విశాలం చేసుకుంటే ప్రతీ వాళ్లలోని సంతోషం విచ్చుకుని జీవితాలు వికసితమౌతాయి. అందరం ఆనందంగా ఉందాం! బాబుకి నా ఆశీస్సులు తెలపండి" లేఖ చదువు పూర్తయింది.

×××

తరువాత కర్తవ్యాకి నాంది పలుకుతూ సత్యవతి అంటోంది "అందుకే సంసారం సాగరమంటారు. అల ఎంత నడిసంద్రంలోకి లాక్కెళ్లినా? చివరకు ఒడ్డుకు చేర్చే వెళ్లుతుంది. కడలే కూడుగా బతికిన వంశంలో పుట్టిన దాన్ని నేను ఇలాంటి ఆటుపోటు జీవితాలెన్ని చూడలేదు. ఇక లేవండి" అంది. అలసిపోయిన లత,సాగర్ సేదతీరతానికన్నట్టు ఒకరికొకరు ఆసరాగా లోపలిదోవపట్టారు.

# ఉద్యమ వార్తలు

### శ్రీకాకుళం

సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రభుత్వం అన్ని మేనేజ్మెంట్ల వారికి కూడా టెట్ క్వాలిఫై అవ్వాలి అనడం ప్రభుత్వ నిర్ణయం అయినప్పటికీ 2010 కంటే ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపులు ఇవ్వకపోవడం చాలా ఇబ్బంది కరం. ప్రభుత్వం వెంటనే స్పందించి టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు చేయాలని సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వెయ్యాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ గారు డిమాండ్ చేశారు శ్రీకాకుళంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ విద్యారంగం ప్రయోగాలకు నిలయంగా మారుతుందని ఉపాధ్యా యులపై పరీక్షల భారం ఎక్కువగా ఉంటుందని పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక నుండి సెలవులు ఆదివారాలు మినహాయింపు నివ్వాలని ఆయన కోరారు టెట్ కి వ్యతిరేకంగా కేంద్రం ఉపాధ్యాయ సంఘం ఎస్టిఎఫ్ఐ ద్వారా దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ జనవరి 29న భారీ ధర్నా కార్యక్రమం చేస్తుందని దీనికోసం యుటిఎఫ్ నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన కోరారు అలాగే ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని బోధ నేతర కార్యక్రమాల నుండి విముక్తి చేయాలని




అప్పుడే క్వాలిటీ ఎడ్యుకేషన్ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. పెండింగ్లో ఉన్న డి ఏ లను పిఆర్సి ని వెంటనే ప్రకటిం చాలని ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ బాబురావు బమ్మిడి శ్రీరామ్మూర్తి తో పాటు కే వైకుంఠరావు కేదాలయ్య బీ ధనలక్ష్మి బి రవికుమార్ ఆఫీస్ బేరర్స్ జి సురేష్ పి సూర్య ప్రకాష్ జి శ్రీరామచంద్రమూర్తి జి నారాయణరావు వై వాసుదేవరావు కే రమేష్ జి రమేష్ ఎం మురళి ప్రకాష్ బి గౌరీశ్వరరావు బి శంకర్రావు ఎస్ స్వర్ణకుమారి తో పాటు అందరు ఆఫీస్ బ్యారెర్స్ పాల్గొన్నారు.

### పార్వతీపురం మన్యం

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి పూర్తిగా వెసులుబాటు కల్పించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు.. ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. బుధవారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆ ఫెడరేషన్ జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి టెట్ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలన్నారు. దీని కోసం సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో కూడా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు తగిన విద్యార్హతలతో డిఎస్ సి పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికై దశాబ్దాల తరబడి ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తున్న వారిని ఇప్పుడు మరలా టెట్ పరీక్ష రాయాలనడం సరికాదని ఆయన చెప్పారు. విద్యాహక్కు చట్టంలో అవసరమైతే దీనిపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో సవరణ తేవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యుటిఎఫ్

పోరాట కార్యక్రమాల్ని చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 20 నుంచి 27 తేదీ మధ్యలో లోక్సభ, రాజ్యసభ సభ్యులకు చట్ట సవరణ చేసేలా ప్రయత్నించాలని వినతి పత్రాలు అందిస్తున్నా మన్నారు. డిసెంబరులో డివిజన్, జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్ర మాల్ని నిర్వహిస్తామని తెలిపారు. సుప్రీంకోర్టులో ఈపాటికి యుటిఎఫ్ భాగస్వామ్యంగా ఉన్న అఖిలభారత సంస్థ అయిన ఎస్ఎఫ్ఐ ద్వారా రివ్యూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పిటిషన్లు వేశాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్లు వేసి లక్షలాదిమంది ఉపాధ్యాయులు ఆందోళన చెందకుండా టెట్ మినహాయింపు పొందేలా చూడాలని కోరారు. జనవరి 29న టెట్ తోపాటు అనేక విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీ మోహనరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రమేష్, కె. భాస్కరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### విజయనగరం

రాష్ట్రంలో వివిధ రకాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ లేకపోవడం వలన చాలా రకాల సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని వెంటనే 73 74 జీవోలు ప్రకారము ఉమ్మడి సర్వీసులు కల్పించాలని డిమాండ్ చేశారు.

విజయనగరం జిల్లా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశంలో మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ లేకపోవడం వలన డిఈఓ, డిప్యూటీ డిఈఓ వంటి క్రియాశీలకమైన మరియు పాఠశాలలో తనిఖీ చేయాల్సిన పోస్టులలో ఒక్క ఉపాధ్యాయుడు ప్రమోషన్ పొందకపోవడం శోచనీయం అని ,జీవో 243 రద్దు చేయడం వలన పాఠశాల విద్య నుండి కళాశాల విద్యను విడదీయడం వలన జూనియర్ లెక్చరర్ పోస్ట్ లలో ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించడం లేదని. నాన్ టీచింగ్ సిబ్బందికి జూనియర్ లెక్చరర్ గా ప్రమోషన్లు కల్పించడం అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆ అవకాశం కల్పించకపోవడం అసంబద్ధమని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల విద్యలో క్రియాశీలకంగా ఉన్న ఎంఈఓ 1 నియమకాల్లో ఈ సర్వీస్ రూల్స్ లేక 400 పైగా మండలాల్లో మండల విద్యాశాఖ అధికారులు లేకుండగానే విద్యా సంవత్సరం పూర్తయిపోతుంది వెంటనే ఉమ్మడి సర్వీసులు ఏర్పాటు చేసి విద్య రంగ పటిష్టతకు తోడ్పడాలని డిమాండ్ చేశారు .

**యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు**

ఉత్తీర్ణత కావాలనే సుప్రీంకోర్టు ఉత్తర్వుల నుండి ఉపాధ్యాయులను మినహాయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వెంకటేశ్వర్లు డిమాండ్చేశారు. డిఎస్సి రాసి ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు నేడు టెట్ పాస్ కావాలనే నిబంధనను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర మానవరుల శాఖలను కోరుతున్నామన్నారు. దేశంలో చాలా రాష్ట్రాలు, ఎసిటిఎఫ్ఐ లాంటి ఉపాధ్యాయ సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేశాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని విద్యాహక్కు చట్టానికి సవరణలు చేసి, టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించే విధంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్ రావు, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జె.విఆర్ కె ఈశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు వి.ప్రసన్నకుమార్, కార్యదర్శులు కె.ప్రసాదరావు, చుక్క తిరుపతినాయుడు, అల్లు శంకర్రావు, బి.రాజారావు, ఎన్.సత్యనారాయణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. అప్పారావు, ఎస్.వెంకట్రావు, జి.సుశీల, జి.గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి**

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ కెఎస్–ఎస్. ప్రసాద్ డిమాండ్ చేశారు. అనకాపల్లిలోని సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగిన యుటిఎఫ్ జిల్లా కార్యదర్శివర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్వీసులో ఉన్న టీచర్లందరూ తప్పనిసరిగా టెట్ పాస్ అవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలన్నారు. 2010కి ముందు ఉపాధ్యాయ అర్హత పరీక్ష లేదని, అలాంటప్పుడు అంతకు ముందు ఉపాధ్యాయ వృత్తిలోకి

ప్రవేశించిన వారు కూడా టెట్ పాస్ అవ్వాలనే నిబంధన ఎందుకని ప్రశ్నించారు. టెట్ నుంచి వారిని మినహాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం విడుదల చేసిన మెమో 57 ప్రకారం 20045 ముందు విడుదలయిన నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగంలో జాయిన్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం సుముఖంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వారికి పాత పింఛను విధానాన్ని అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. బోధనేతర పనుల భారం ఉపాధ్యాయులపై అంతకంతకూ పెరుగుతోందన్నారు. ఉపాధ్యాయులను మాట్లాడుతున్న ప్రసాద్ బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేస్తున్న ఏకోపాధ్యాయులు, ఐచ్ఛిక సెలవులను వాడుకొనే వెసులుబాటు కల్పించాలన్నారు. ట్రాన్స్ఫర్ అయినప్పటికీ ఇంకా రిలీవ్ కాని ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, వారిని వెంటనే కొత్త పాఠశాలలకు పంపాలని డిమాండ్ చేసారు.

మెగా డిఎస్సి ద్వారా ఎంపిక కాబడి నూతనంగా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు నేటికీ జీతాలు అందకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించడానికి తగు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై ఇప్పటి వరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం కాలేదని, అది సరికాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్, జిల్లా గౌరవాధ్యక్షులు పంపనబోయిన వెంకటరావు, సహాధ్యక్షులు రొంగలి అక్కునాయుడు, జిల్లా కార్యదర్శులు గుత్తుల సూర్య ప్రకాష్, వైరాల రమేష్రవు, నడిగట్ల శేషు కుమార్, వెంగళ చైతన్య శీల, రాష్ట్ర కౌన్సిలర్లు ఎల్లయ్య బాబు, ఎంవి.అప్పారావు, గేదెల శాంతి దేవి తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ**

కాకినాడ యూటీఎఫ్ హోమ్ లో జరిగిన కాకినాడ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమీక్షా సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ గారు మాట్లాడుతూ 5 ఏళ్లు కంటే ఎక్కువ సర్వీస్ కలిగిన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు పై దృష్టి పెట్టాలని వెంటనే సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయాలని అలాగే విద్యా హక్కు చట్టంలో సెక్షన్ 23(2) కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 20 నుండి 27 వరకూ రాష్ట్రంలో ఉన్న అందరు లోక్ సభ, రాజ్య సభ సభ్యులను కలిసి వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో టెట్ మినహాయింపు పై చర్చ జరిపేలా ప్రయత్నం చేయాలని ప్రాతినిధ్యం చేయడం జరుగుతుందని, డిసెంబర్ 9,10 తేదీలలో డివిజన్ స్థాయిలో ర్యాలీలు జయప్రదం చేయాలని, అలాగే డిసెంబర్ 18 వ తేదీన జిల్లా స్థాయిలో ధర్నాలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేయాలని పిలుపు ఇచ్చారు.

అప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పందించక పోతే జనవరి 29వ తేదీన డిల్లీ లో జంతర్ మంతర్ వద్ద దేశ వ్యాప్తంగా ఎస్టీఎఫ్ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక లో ఆదివారాలు, సెలవురోజులు మినహాయింపు ఇవ్వాలని, డీఎస్సీ 2025 ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడానికి అడ్డంకి గా ఉన్న సమస్యలు పరిష్కరించి జీతాలు వెంటనే విడుదల చేయాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో 57 ప్రకారం గత సమావేశంలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2025 వేసవిలో బదిలీ పొంది ఇప్పటికీ రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, బోధనేతర కార్యక్రమాలన్నిటి నుండి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని ఇప్పుడు మాత్రమే విద్యార్థులకు క్వాలిటీ

ఎడ్యుకేషన్ అందించడానికి వీలు అవుతుందని, స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ కలిగిన ఎస్జీటీ లకు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్ ఇవ్వాలని, సింగిల్ టీచర్ ఉపాధ్యాయులకు ఓ హెచ్ వినియోగించు కోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అలా జరగని పక్షంలో వర్కింగ్ డేస్ 220 పైబడి ఉన్నాయి కావున ఆ పాఠశాలలకు సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు..

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కిషోర్ కుమార్, టి రవి చక్రవర్తి, యూటీఎఫ్ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీ హెచ్ సూరిబాబు, కె వి వి నగేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం వి సాయిరాం, అసోసియేట్ అధ్యక్షులు వి వి రమణ, బి నాగమణి, కోశాధికారి పి వి ఎన్ గణేశ్వరరావు , జిల్లా కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

స్కూల్ కాంప్లెక్స్‌ల స్థాయి నుంచి యుటిఎఫ్ ని మరింత బలోపేతం చేద్దామని యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నవంబర్ 21న్న రాజమహేంద్రవరం యుటిఎఫ్ హోమ్ లో తూర్పుగోదావరి జిల్లా ఆఫీస్ బ్యారెర్ల సమావేశం జరిగింది. జిల్లా యుటిఎఫ్

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీ జయకర్, ఏ షరీఫ్, రాష్ట్ర కార్యదర్శి అరుణ కుమారి, యుటిఎఫ్ పత్రికా సంపాదకులు సురేష్ కుమార్ నేతృత్వంలో జరిగింది.ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు మేరకు సర్వీస్ లో ఉన్న టీచర్లు కూడా తప్పనిసరిగా టెట్ పరీక్ష రాయాలన్న నిబంధనను తరలించాలని కోరుతూ జనవరి 29న ఢిల్లీలో టీచర్లతో ఆల్ ఇండియా మార్చ్ నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం రాజమండ్రి యుటిఎఫ్ హోమ్ లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శుల సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష రాయాలి అనే నిబంధన నుంచి మినహాయింపు ఇవ్వాలని ఇప్పటికే నాలుగు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసాయన్నారు. అలాగే యుటిఎఫ్ భాగస్వామ్యం ఉన్న జాతీయ స్థాయి ఉపాధ్యాయ సంస్థ ఎస్ టి ఎఫ్ ఐ కూడా ఈ విషయం మీద కోర్టులో ఇంప్లీడ్ అయింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విషయం మీద యూటిఎఫ్ పక్షాన విజ్ఞాపన చేశామని త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ వేస్తుందని ఆశాభావంతో ఉన్నామన్నారు. అలాగే మరోవైపు పార్లమెంటు సభ్యులను, రాజ్యసభ సభ్యులన కలిసి పార్లమెంటులో విద్యాహక్కు చట్టంలో సవరణకు కూడా ప్రయత్నంచేస్తున్నామన్నారు. కుల,మత, ప్రాంతీయ విభేదాలు లేని ఐక్య సమ సమాజాన్ని నిర్మించుకోవడానికి యుటిఎఫ్ ఉపాధ్యాయులు ముందు ఉండాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించుకోవడానికి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణకుమారి

ఐక్య ఉపాధ్యాయ పత్రిక రాష్ట్ర సంపాదకులు సురేష్ కుమార్, జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు పి జయకర్, ప్రధాన కార్యదర్శి షరీఫ్, ఉపాధ్యక్షులు విజయ గౌరీ, కోశాధికారి

ఇవీఎస్ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఇ శ్రీమణి, భవాని, చిలుకూరి శ్రీనివాసరావు

కే రమేష్, నాగభూషణం, శ్రీనివాసమూర్తి, రమణ, దయానిధి, ప్రకాష్, ఎం శ్రీనివాస్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

రాష్ట్రంలో సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెయస్ యస్.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కెయస్ యస్.ప్రసాద్.. మాట్లాడుతూ రాష్ట్రంలో సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులు టెట్ పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణత అవ్వాలనే సమస్య నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని, విద్యా హక్కు చట్టంలో ఉన్న నిబంధనలు సవరించేందుకు పార్లమెంట్లో చట్ట సవరణ చేయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనకు ఎక్కువ సమయం కేటాయించే విధంగా చూడాలన్నారు. పెండింగ్లో ఉన్న ఒక ఆర్థిక బకాయలు, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యూటీ, సరెండర్ లీవ్ బకాయిలు, ఏ.పి.జీ.ఎల్.ఐ బకాయిలు, పిఎఫ్ పార్ట్ పేమెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్సి.హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా కలిసి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసరావు, ఎ సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

రాష్ట్రంలో వివిధ రకాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ లేకపోవడం వలన చాలా రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వెంటనే 73, 74 జీవోలు ప్రకారం ఉమ్మడి సర్వీసులు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర్ నాయుడు అధ్యక్షతన ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు జీవీ.రమణ మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ లేకపోవడం వలన డీఈఓ, డిప్యూటీ డీఈఓ వంటి క్రియాశీలకమైన పాఠశాలలో తనిఖీ చేయాల్సిన పోస్టులలో ఒక ఉపాధ్యాయుడు ప్రమోషన్ పొందకపోవడం శోచనీయమన్నారు. జీవో 243 రద్దు చేయడం వలన జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించడం లేదని, నాన్ టీచింగ్ సిబ్బందికి జూనియర్ లెక్చరర్ గా ప్రమోషన్లు కల్పించడం, అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అవకాశం కల్పించకపోవడం అసంబద్ధమని అన్నారు. అదేవిధంగా పాఠశాల విద్యలో క్రియాశీలకంగా ఉన్న ఎంఈఓ 1 నియమకాల్లో సర్వీస్ రూల్స్ లేక 400 పైగా మండలాల్లో మండల విద్యాశాఖ అధికారులు లేకుండగానే విద్యా సంవత్సరం పూర్తయిపోతుందని, వెంటనే ఉమ్మడి సర్వీసులు ఏర్పాటు చేసి విద్యారంగ పటిష్టతకు తోడ్పడాలని డిమాండ్ చేశారు. అలాగే టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు.

2010కి ముందు నియమించబడ్డ ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాలకి మించి సర్వీసు ఉంటే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పాస్ కావాలనే సుప్రీంకోర్టు ఉత్తర్వుల నుండి ఉపాధ్యాయులను మినహాయించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. డీఎస్సీ రాసి ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు నేడు టెట్ పాస్ కావాలని నిబంధనను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర మానవరుల శాఖలను కోరుతున్నామన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎన్.మునిగండన్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ తరువాత ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఖాళీగా ఉన్న 1043 ఉపాధ్యాయ పోస్టులను ఉద్యోగోన్నతలు, డీఎస్సీ ద్వారా వెంటనే ఏర్పాటు చేయాలని అంతవరకు విద్యా వాలంటీర్ల ద్వారా విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కె.రెడ్డప్ప నాయుడు, ఎస్. రెహానా బేగం, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా, జిల్లా కార్యదర్శులు ఏ. కృష్ణమూర్తి, కె. సరిత, ఎం.పార్థసారథి, పి. సురేష్, కె. గణేష్ కుమార్ పాల్గొన్నారు.

**అన్నమయ్య**

